ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ ల కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 31 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 115
Friday 31 July 2026 | Vol.No 28 Issue No .115
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## తెలంగాణ విద్యారంగం
# బలోపేతానికి కృషి

- కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి
- పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా
- పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం
- ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు
- 2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి





హైదరాబాద్,జూలై30 : తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా మిగతా 2లో..

## ఎన్నికల్లో గెలవకుండా మంత్రిగా
# ఇంకెంతకాలం

- వరుసగా రెండుసార్లు మంత్రిగా కొనసాగడం సరికాదు
- బీహార్ మంత్రి దీపక్ ప్రకాశ్‌ను ఉద్దేశించి సుప్రీం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూలై30 : ఎన్నికల్లో గెలవని వ్యక్తిని ఇంకెంతకాలం మంత్రిగా కొనసాగిస్తారని బిహార్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దీపక్ ప్రకాశ్ ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. ఆరు నెలల గడువు ముగిసిన తర్వాత కూడా ఆ పదవిలో కొనసాగించడంపై సమాధానం చెప్పాలని సమ్రాట్ చౌధరీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. సాధారణంగా ఎన్నికల్లో గెలవని వ్యక్తులు రాష్ట్ర మంత్రిగా నియమితులైతే.. వారు ఆరునెలల్లోగా ఏదో ఒక నియోజకవర్గం నుంచి గెలివాల్సి ఉంటుంది. లేదా మిగతా 2లో..



## కూరగాయల సాగును
# ప్రోత్సహించండి

- సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి
- ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి
- నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ

రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని మిగతా 2లో..

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత



హైదరాబాద్,జూలై30 : వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ మిగతా 2లో..

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

- దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

భద్రాద్రి కొత్తగూడెం,జూలై30 : పేదలకు ఇంటిచింత లేకుండా చేయాలనే ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విడతల వారీగా పేదలందరికి ఇంటికలను సాకారం చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ మిగతా 2లో..

## వాయుగుండం ప్రభావంతో
# భారీ వర్షాలు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్,జూలై3 : వాయుగుండం ప్రభావం నేపథ్యంలో భారీ వర్ష్షాలు కురిసే అవకావంఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర మిగతా 2లో..

# అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ,
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,జూలై30 : అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మిగతా 2లో..

## ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

- అనుకూలమైన విధానాల అమలుపై దృష్టి
- ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంజయ్ జాజు



హైదరాబాద్,జూలై30 : రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, మిగతా 2లో..

## రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల
# లీకేజీ నిరోధక బిల్లు

- లీకులపై కఠిన చర్యల కోసమే బిల్లు అని చెప్పిన మంత్రి
- విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై అమిత్ క్షమాపణలు చెప్పాలన్న ఖర్గే



న్యూఢిల్లీ,జూలై30 : ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' రాజ్యసభ ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించ బోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ మిగతా 2లో..

## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

- లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు




న్యూఢిల్లీ,జూలై30 : వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. మిగతా 2లో..

# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

- ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ
- ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్



అమరావతి,జూలై30 : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు మిగతా 2లో..

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం..
# భోగాపురం విమానాశ్రయం

- ఆంధ్రుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రూపుదిద్దుకున్న టెర్మినల్
- గ్లోబల్ ఇమేజ్‌కి చిరునామా భోగాపురం ఎయిర్‌పోర్ట్
- మంత్రి కందుల దుర్గేష్



భోగాపురం, జులై 30 : ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రాజకీయ, ఆర్థిక, పర్యాటక వృద్ధికి ప్రధాన చిరునామాగా మారనుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న "అల్లూరి మిగతా 2లో..

# సిదిరితో జగన్ ములాఖత్ రద్దు

- సాయంత్రం 5 తరవాత జైలు వద్దకు జగన్
- నిబంధనల మేరకు ములాఖత్ కుదరదని తేల్చిన సిబ్బంది

శ్రీకాకుళం,జూలై30 : వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు. సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. ఈ విషయంపై జైలర్.. మిగతా 2లో..

## సిదిరితో జగన్ ములాఖత్ రద్దు

ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్ అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. ఇకచేసేది లేక జైలు వద్ద అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అంతకుముందు విశ్వాఖ చేరుకున్న జగన్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం చేరుకున్నారు. ప్రస్తుతం అంపోలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన జైలులో ములాఖత్ ద్వారా పరామర్శించాలనుకున్నారు. ఎన్నికల అనంతరం జగన్ శ్రీకాకుళం జిల్లాకు రావడం ఇదే తొలిసారి కావడంతో వైసీపీ శ్రేణులు ఈ పర్యటనకు ప్రాధాన్యం ఇచ్చాయి. సీదిరి అప్పలరాజు కుమారుడు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో, కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై పోలీసులు అప్పలరాజును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనను పరామర్శించడానికి ఇక్కడికి చేరుకున్నారు. భోగాపురం, పూసపాటిరేగ, పైడి భీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల మీదుగా అంపోలు జిల్లా జైలుకు చేరుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు అప్పలరాజుతో ములాఖత్ నిర్వహించాలనుకున్నారు. అయితే, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించారు పోలీసులు.. జైలు వద్ద ములాఖత్‌కు మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. ర్యాలీలు, భారీ జనసమీకరణకు అనుమతి లేదని శ్రీకాకుళం పోలీసులు స్పష్టం చేశారు. గతంలో క్రౌడ్ గ్యాదరింగ్‌ల సమయంలో చోటుచేసుకున్న ఘటనలు, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన, శాంతిభద్రతల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు..అయినా జగన్ సమయానికి అక్కడికి చేరుకోలేక పోయారు.

## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కూరగాయల సాగును ప్రోత్సహించండి

అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్‌టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలు అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్ప్రింక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాల సబ్సిడీపై అందించి పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని తెలిపింది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు అధిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షించేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై ఇటీవల చేపట్టిన శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశించారు. అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు ల్యాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.

## తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ్'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బృందంతో ఇవాళ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహణలో తాము మానవత్వంతో వ్యవహరిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన సీఎం, వారి సమస్యల పరిష్కార బాధ్యతను పూర్తిగా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రమోషన్లు, బదిలీలు ఇంటికే వస్తాయని, ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల భవిష్యత్తు, బడులలో సౌకర్యాల పైనే దృష్టి పెట్టాలని కోరారు. ఐఏఎస్ అధికారులనైనా సులభంగా బదిలీ చేయవచ్చని, కానీ టీచర్ వ్యవస్థ అత్యంత శక్తివంతమైనదని కొనియాడారు. బడులలోని పిల్లల సమస్యలపై తనతో చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులలో చదివితే ఏం అవుతావు?' అని ఎవరైనా అడిగితే, 'తెలంగాణ సీఎం అవుతాను' అని పిల్లలు ధైర్యంగా చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, ఎలాంటి మంత్రి పదవి అనుభవం లేకపోయినా ఈరోజు సమర్థవంతంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నానని గుర్తుచేశారు. ఇటీవల తాను హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని చెబుతూ, కేవలం తెలివి ఉంటే సరిపోదని, క్రమశిక్షణేళి మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు అడగకపోయినా 2024 జనవరి నుంచి ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా సమయానికి వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం పెంచామని వివరించారు. అమెరికాపైనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల వైపు దృష్టి సారించాలని, భాష అనేది కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెళకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సి.ఎస్. అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. త ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు మరింతగా ఎగుమతి చేసేందుకు రాష్ట్రంలో అనుకూల వాతావరణం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అధికారులతో సమన్వయం పెంపొందించి రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి మరింత కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక, సంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డా.జి.ముకుంద రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఎగుమతుల ప్రోత్సాహక సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీక్ వల్ల చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పేపర్ లీక్ కాకుండా ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టలేదు. 2024లోనే ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదు? దిల్లీలో విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అమిత్‌షా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు తప్ప విద్యార్థులపై ప్రేమ లేదని కేంద్ర వైఖరిని ఎండగట్టారు. బిహార్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థులపై తుపాకులు ఎక్కుబెట్టారని విమర్శించారు. ఆందోళన చేసిన యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువా ఓరం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా(హైడ్రా, జిహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎన్నికల్లో గెలవకుండా మంత్రిగా ఇంకెంతకాలం

శాసనమండలి సభ్యుడిగానైనా ఎన్నిక కావాలి. కానీ దీపక్ ప్రకాశ్ 2025 నవంబర్‌లో పంచాయతీ రాజ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తొలుత ఏప్రిల్ 25, 2026 వరకు మంత్రిగా కొనసాగారు. అప్పుడు నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో క్యాబినెట్ మొత్తం రద్దయింది. తర్వాత సమ్రాట్ చౌధరీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయగా.. దీపక్ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మధ్యలో 22 రోజులు ఏ పదవీలో లేరు. అంటే నిరవధికంగా ఆరునెలల పాటు దీపక్ మంత్రిత్వ బాధ్యతల్లో లేనట్లయ్యింది. సాధారణంగా ఆరు నెలల్లోపు శాసనసభకు ఎన్నిక కాకపోతే.. మంత్రి పదవిని కోల్పోతారు. కానీ ఇక్కడ ఒకే మంత్రి విషయంలో ఆరు నెలల గడువును రెండుసార్లు వినియోగి చడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. దీపక్ ఎన్నికల్లో గెలవకపోయినా ఆయనను రెండోసారి మంత్రిగా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇది రాజ్యంగాన్ని మోసం చేయడమే అవుతుందని, మంత్రి పదవి కేటాయింపు చెల్లనిదిగా ప్రకటించాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చట్టాన్ని ప్రశ్నించడమే అవుతుంది. ఎన్నిక కాకుండా ఒక మంత్రిని ఆరునెలలకు పైగా ఎలా కొనసాగిస్తున్నారనే దానిపై సమాధానం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం బిహార్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణను ఆగస్టు 4కు వాయిదావేసింది. ఇదిలా ఉంటే.. ప్రమాణస్వీకారం సమయంలో కూడా దీపక్ వార్తల్లో నిలిచారు. ప్రముఖ రాజకీయ నాయకులంతా కుర్తా, పైజామా, ధోవతీలతో రాగా.. దీపక్ మాత్రం చాలా డిఫరెంట్‌లుక్‌లో కనిపించి, అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు. క్యాజువల్ షర్ట్, ప్యాంట్ ధరించిన ఆయన.. అదే వేదికపై ఉన్న ప్రధాని మోదీని కలిశారు. రాష్ట్రీయ లోక్ మోర్చా చీఫ్ ఉపేంద్ర కుశ్వాహా కుమారుడే ఈ దీపక్. ఆయన తల్లి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం.. భోగాపురం విమానాశ్రయం

సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులతో, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ లోపల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కట్టడాలు, కళాకృతులను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించగా సంబంధిత వివరాలను సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు వివరించారు. అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్‌లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు.'ఫ్లైయింగ్ ఫిష్' ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్క లేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యాటకం, విమానయాన, పారిశ్రామిక రంగాలలో విపరీతమైన అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్ ఈ ఎయిర్ పోర్ట్ అని చెబుతూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో ఇది కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'థింసా' నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని వెల్లడించారు. ఆగస్టు 1న జరగనున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ÷-లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియ నుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణతో పాటు నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు, పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 77,442 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి అవుట్ ఎ÷-లోగా 67, 000 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము**

**రెవెన్యూ కార్యాలయం,**
**భూ సేకరణ & యూనిట్-II,**
**సాగునీటి ప్రాజెక్టు :: మహబూబ్‌నగర్**
**ప్రకటన**
**ఫారం - VII**

నం. REV/G1/LAG/0005/2026-G-SECTION తేదీ : 16.07.2026

**(నియమం25 యొక్క ఉపనియమం (1) మరియు చట్టం30, 2013 లోని సెక్షన్ 19 (1)ను చూడండి)**

తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ దృష్టికి వచ్చిన ప్రకారం, మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, కోతూర్ గ్రామంలో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం కింద డిస్ట్రిబ్యూటరీ 50 కాలువ తవ్వకం కోసం ప్రజా ప్రయోజనార్థం మొత్తం Ac.0.16 గుంటల భూమి అవసరమవుతోంది.
అందువల్ల, పై ప్రాజెక్టు కోసం సేకరించబడుతున్న మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, కోతూర్ గ్రామంలోని ప్రామాణిక కొలత ప్రకారం ఎక్కువగానీ తక్కువగానీ Ac.0.16 గుంటల విస్తీర్ణం గల భూమి భాగానికి సంబంధించిన ఈ ప్రకటన చేయబడుతోంది. దాని వివరణ క్రింది విధంగా ఉంది.

గ్రామం : కోతూర్ మండలం : మిడ్జిల్ జిల్లా : మహబూబ్‌నగర్

| క్రమ సంఖ్య | సర్వే నెం | పొడి / I.D / తడి | భూమి రకం | సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎకరాల్లో) | ఆసక్తి కలిగిన వ్యక్తి పేరు & చిరునామా | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు | నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 269 | పొడి | పట్టా | 0.10 | చీపిరి సైలు, తండ్రి: సి. బాలయ్య | - | - | - | - | - | - |
| 2 | 269 | పొడి | పట్టా | 0.06 | చీపిరి సత్యనారాయణ, తండ్రి: సి. బాలయ్య | - | - | - | - | - | - |
| | | | మొత్తం | 0.16 | | | | | | | |

ఆసక్తి కలిగిన వ్యక్తుల అభ్యంతరాలను, చట్టం నం.30, 2013 లోని సెక్షన్ 15 ప్రకారం నిర్వహించిన తగిన విచారణ అనంతరం ఈ ప్రకటన చేయబడుతోంది. భూసేకరణ కారణంగా పునరావాసం కల్పించాల్సిన కుటుంబాలు లేవు.
సదరు భూమి లేదా దాని ఏదైనా భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప రాయి, స్లేట్ లేదా ఇతర ఖనిజాలు, భూమి సేకరణకు ఉద్దేశించిన ప్రాజెక్టు నిర్మాణ దశలో తవ్వి, తొలగించి లేదా ఉపయోగించాల్సిన ఖనిజాల భాగాలు మినహా, అవసరం లేనివిగా పరిగణించబడతాయి.
భూమికి సంబంధించిన పటాన్ని ఏదైనా పనిదినంలో ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ & పునరావాసం, యూనిట్ - II, సాగునీటి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కార్యాలయంలో పరిశీలించవచ్చు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, LA,R&R యూనిట్ - II, సాగునీటి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్, (రెవెన్యూ) మహబూబ్‌నగర్
సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO NO.547-LA/PP/ADVT/PUB/2026-27 తేది 01/06/2026

# సంపాదకీయం

## ప్రతిపక్షంగా విఫలం అవుతున్న కాంగ్రెస్ !

ఈ దేశ దౌర్భాగ్యం ఏమంటే అసమర్థ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండడం. అధికారంలో ఉంటే అవినీతికి పాల్పడడం, కుంభకోణాలను చేయడం, పాలనను గాలికి వదిలి వేయడం చూశాం. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్ సింగ్‌ను ముందుకు పెట్టి ఎన్ని అరాచకాలు చేశారో చెప్పలేం. అలాగే ప్రతిపక్షంలో గత పదేళ్లుగా నిర్మాణాత్మక పాత్ర పోషించడంలోనూ విఫలం అవుతూ వస్తోంది. నిజానికి ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతి పక్షానిదే బలమైన పాత్ర అని చెప్పాలి. దీనిని గుర్తించి నడచుకోవడంలో కూడా కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యింది. అధికార ఎన్‌డిఎ తప్పుడు పనులు చేస్తుంటే నిలదీయడం లేదు. ఆశ్రిత పక్షపాతం చూపితే నిలదీయడం లేదు. ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలు చేయడం లేదు. ఎందుకంటే ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, కుటుంబ పాలన కాంగ్రెస్‌లో నరనరాన జీర్ణించుకుపోయింది. ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు పార్లమెంట్‌లోనే ఉన్నారు. కుటుంబ పాలనకు ఇదే నిదర్శనం. ఇకపోతే పార్లమెంట్ సమావేశాల్లో కూడా బలంగా ప్రజల వాణిని విన్పించడం లేదు. కాక్రోచ్ పార్టీకి వస్తున్న ఆదరణను తమ ఖాతాలో వేసుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. వారి ఉద్యమాన్ని హైజాక్ చేసి లబ్ది పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ క్రమంలో వారుచేస్తున్న ఆందోళనలు ఎబ్బెట్టుగా ఉన్నాయి. తాజాగా పార్లమెంట్ లోపలా బయటా విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశించారో చెప్పాలన్న డిమాండ్ చేస్తున్నారు. పార్లమెంట్ బయట ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు. అందరూ గతంలో పాలన చేసిన వారే. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ అంతా పాలకులుగా ఉండివచ్చిన వారే. లాఠీ ఛార్జ్ చేయమని హోంమంత్రి ఆదేశిస్తారా అన్నది కూడా తెలియని వారు మన పాలనా వ్యవస్తలో ఉండడం దౌర్భాగ్యం. పోలీస్ మాన్యువల్ కూడా తెలియకుండా రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతున్నారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ తప్పితే పోలీసులే నిర్ణయం తీసుకుని లాఠీఛార్జ్ చేస్తారు. నిషేధిత పార్లమెంట్ పరిసరాల్లో, ప్రధాని నివాసం వద్ద ఎలాంటి ఆందోళనలు జరిగినా తప్పకుండా కంట్రోల్ చేస్తారు. ఇదికూడా తెలియ నట్లుగా ప్లకార్డులు పట్టుకుని లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశాలిచ్చారో చెప్పాలని నినాదాలు చేయడం సిగ్గుచేటు. ఇది కేవలం రాజకీయంగా చేస్తున్న ఆందోళన తప్ప ఇందులో చిత్తశుద్ధి లేదని వారికి కూడా తెలుసు. అసలు కాంగ్రెస్ నిర్మాణాత్మకంగా వ్యవహరించి ఉంటే ఇవాళ విద్యార్థులు రోడ్డుకెక్కాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదు. జూన్ 6న సీజేపీ ఏర్పడడంపై వచ్చిన ప్రతిస్పందన చూసిన తర్వాతగానీ కాంగ్రెస్ గళం విప్పలేదు. మే మొదటి వారంలో పేపర్ లీక్ జరిగి, మే 12న పరీక్ష రద్దయిన తర్వాత కాంగ్రెస్ తీవ్రంగా ప్రతిస్పందించి ప్రభుత్వాన్ని జవాబుదారీ చేసేందుకు చేయాల్సినన్ని ప్రయత్నాలు చేయలేదు. జూన్ 17న రాజస్థాన్‌లోని కోటాలో 'ఛాత్రోంకి గుంజ్' పేరిట విద్యార్థుల ర్యాలీని నిర్వహించిన రాహుల్‌గాంధీ ఆ తర్వాత 23 రోజుల పాటు అదృశ్యమై జర్మనీలో కాలక్షేపం చేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు ఢిల్లీలో ప్రవేశించి తమ ఆందోళన తీవ్రతరం చేసిన తర్వాత, పార్లమెంటు సమావేశాలు మరో మూడు రోజుల్లో జరుగుతా యనగా రాహుల్‌లో కలవరం కలిగింది. అందుకే అమాంతంగా లేచి ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. రాజకీయాల్లో నిరంతరత్వం, నిత్య క్రియాశీలత్వం లేకపోతే పరిస్థితి మరొకరి చేతుల్లోకి వెళుతుందన్న విషయం రుజువైంది. మునుపటిలాగా నాటకీయంగా ధర్నాలు చేయడం, అరెస్టు కావడం వల్ల ప్రజల సానుభూతి లభించదని కాంగ్రెస్ గ్రహించాలి. 2014 నుంచీ పార్లమెంట్‌ను కాంగ్రెస్ స్తంభింపజేయడం, నిరసన ప్రదర్శనలు నిర్వహించడం వంటివి చేస్తూనే ఉన్నది. అందంతా కేవలం నాకీయ రాజకీయ ప్రయోజనం కోరి చేస్తున్నవే. కేవలం నెలరోజుల నిరసనతో కాక్రోచ్ పార్టీ ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేయగలిగింది. అటువంటి నైతిక స్థైర్యం కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ఎందుకు లేకుండా పోయిందన్నదే ప్రశ్న. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికే కాదు, పరీక్షల్లో అక్రమాలను నిరోధించేం దుకు ప్రభుత్వం ఆగమేఘాలపై బిల్లు తేవడానికి, ప్రధానమంత్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లు గురించి ప్రకటించడానికి సిజెపి ఉద్యమమే కారణం. నెల రోజులకు పైగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తూ పరీక్షా పత్రాల లీక్‌కు విద్యామంత్రి నైతిక బాధ్యత వహించాలని కోరిన యువతీ యువకులతో దేశవ్యాప్తంగా ఎంతోమంది కనెక్టయ్యారు. నిజానికి ప్రతి ఉద్యమంలోనూ ఎంతో కొంత హింసాకాండ, విధ్వంసం జరుగుతూనే ఉన్నది. చాలాసార్లు పోలీసుల దమనకాండ అణచితేకు పోలీసులు లాఠీఛార్జ్ షరామమాలే. అంతమాత్రాన మొత్తం ఉద్యమానికి విశ్వసనీయత లేకుండాపోదు. అయితే ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. ఇప్పుడు రాహుల్ వారిని భుజాన వేసుకుని ఊరేగే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని అవమానంగా భావించనక్కర్లేదు. జరిగిన పరిణామాల్ని ఆత్మావలోకనం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు లభించిన అవకాశంగా భావించాలి. కాంగ్రెస్ ఇప్పటికైనా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి.

## శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం

### రికార్డు స్థాయిలో రూ.79,25,000-00 వాహన పార్కింగ్ వేలం



అలంపూర్ జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ వారి కార్యాలయము, హైదరాబాద్ నందు శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి నిర్వహించిన సీల్డ్, ఆన్ లైన్, బహిరంగ వేలం నందు వాహనముల పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు పొందుటకు గాను 6 మంది డిపాజిట్ చెల్లించి వేలం నందు పాల్గొనగా బి. సురేష్ కుమార్, హైదరాబాద్ అందరి కన్నా హెచ్చుపాట పాడి రూ.79,25,000-00 లకు ఈ వేలం పాటను దక్కించుకున్నారు. ఈ మొత్తము గత సంవత్సరము కంటే రూ.9,25,000-00 అదనంగా వచ్చినది. ఈ వేలం కమీషనర్, దేవా దాయ-ధర్మాదాయ శాఖ, హైదరాబాదు వారి ఉత్తర్వులకు లోబడి వుంటుంది. మిగిలిన టెంకాయలు పూజా సామాగ్రి అమ్ముకోను హక్కు పొందుటకు, చీరల నిర్వహణ హక్కు పొందుటకు నిర్వహించిన సీల్డ్, ఆన్ లైన్ & బహిరంగ వేలం నందు గత సంవత్సరము కంటే హెచ్చు పాట రానందున ఈ వేలం పాటను తిరిగి నిర్వహించుటకు వాయిదా వేయనైనది. ఈ వేలం పాటలు రంగారావు, ఈఓ. పర్యవేక్షణలో నిర్వహించ బడినవి. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలి


### - ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. మండలంలో అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సభ్యులతో కలిసి సమగ్రంగా చర్చించారు. మౌలిక సదుపాయాల కల్పన సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో విద్య, వైద్యం, వ్యవసాయానికి మొదటి ప్రాధాన్య ఇస్తూ ప్రజలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి మైనింగ్ స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్, డీపీఓ కల్పన, ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఎంపీఓ, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వేయించండి ఆడపిల్లల ఆరోగ్యం కాపాడండి

### -స్టాఫ్ నర్స్ ప్రమీల



అయిజ జులై 30 ( విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం న్యూ గీతాంజలి పాఠశాలల్లో హెచ్ పి .వి వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ ప్రమీల మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసుగల ఆడపిల్లలకి ఈ వ్యాక్సిన్ వేయించడం వల్ల గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ నివారణలో ఇది ఉపయోగపడుతుందని కావున తప్పకుండా పై వయసులోని ఆడపిల్లలకు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ కె వెంకటేష్, ఆశ వర్కర్ లు జ్యోతి, లక్ష్మీదేవి, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ, సర్పంచుల నిరసనమండల సర్వసభ సమావేశం బహిష్కరణ

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర);

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల సర్వసభ సమావేశాన్ని బీఆర్ఎస్, బీజేపీ ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచులు గురువారం బహిష్కరించారు. తమ గ్రామాలపై అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వివక్షకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, అన్ని గ్రామాలకు సమానంగా నిధులు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## విదేశీ పర్యటనకు ఆగస్టు 7 వరకు జిల్లా స్థాయిలో నామినేషన్ ప్రక్రియ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





గద్వాల జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): తెలంగాణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంను చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఎంసిహెచ్‌ఆర్డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ ఏడాది ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యావ్యవస్థ అధ్యయనానికి వెళ్లి వచ్చిన బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ జిల్లాల అధికారులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఉపాధ్యాయులు అగస్టిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ రెండో విడత విద్యావ్యవస్థ అధ్యయనానికి సింగపూర్, వియత్నం, చైనా, జపాన్, ఫిన్లాండ్ దేశాలకు మరో బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని సమాజంలో సమూల మార్పులు తీసుకురావడానికి విద్య దోహదపడుతుందన్నట్లు చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాబోయే ఐదేళ్లలో విద్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఒక విజన్ తో ముందుకెళ్లాలన్నారు. విద్య, నైపుణ్య అభివృద్ధితోనే యువత భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా పాఠశాలలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటరాక్షన్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ఫేజ్-II' కింద జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ఫేజ్-×లో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 24,2026 వరకు తెలంగాణకు చెందిన ఉపాధ్యాయులతో పాటు తాను కూడా ఫిన్లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడి ప్రపంచ స్థాయి విద్యా విధానాలు, విద్యార్థి కేంద్రిత బోధన, పాఠశాల నిర్వహణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు. ఆ అనుభవాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు. అదే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ఫేజ్-IIలో భాగంగా ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, వియత్నాం, చైనా దేశాలకు రాష్ట్రవ్యాప్తంగా 190 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. వీరిలో ప్రిన్సిపల్/జీహెచ్ఎం కేడర్ నుంచి ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్/పీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు, ఎస్‌జీటీ/టీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇద్దరు పురుషులు, నలుగురు మహిళలు ఉండేలా ఎంపిక చేపట్టడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ఒక అధికారి సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఎంపికకు అర్హులైన అభ్యర్థులు 2026 ఆగస్టు 1 నాటికి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, కనీసం 10 సంవత్సరాల సేవా అనుభవం ఉండాలని, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలో 100 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉండాలని, ఎలాంటి శాఖాపరమైన విచారణలు, చార్జ్‌షీట్లు లేదా క్రిమినల్ కేసులు ఉండకూడదని, విదేశీ పర్యటనకు అనుకూలమైన ఆరోగ్య పరిస్థితి కలిగి ఉండాలని తెలిపారు.

ఎంపికలో గత మూడు సంవత్సరాల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పాఠశాల నమోదు పెంపు, డ్రాప్‌అవుట్‌ల తగ్గింపు, వినూత్న బోధనా విధానాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, పాఠశాల అభివృద్ధిలో చేసిన సేవలు, కమ్యూనిటీ భాగస్వామ్యం, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్‌గా సేవలు, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు, పరిశోధన, ఈ-కంటెంట్ రూపకల్పన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అంతర్జాతీయ విద్యా విధానాలపై అవగాహన వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారినే ఎంపిక చేస్తామని తెలిపారు. అభ్యర్థులందరి అర్హతలను పూర్తి పత్రాధారాలతో జిల్లా స్థాయిలో ధృవీకరించి, ఆగస్టు 7, 2026లోపు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, అనంతరం రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ తుది ఎంపిక చేపడుతుందని తెలిపారు. విదేశీ విద్యా అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసి విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఎంపికయ్యే ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## టెట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు



కడప,జూలై 30 (విజన్ ఆంధ్ర)ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2026) నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో. ఏపీ టెట్ - 2026 పరీక్షల నిర్వహణకు సంబంధించి సన్నద్ధత, ఏర్పాట్లపై. డిఆర్వో మల్లికార్జునుడు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 5 నుంచి 16 వరకు జిల్లాలో టెట్ పరీక్షలు రెండు విడతల్లో నిర్వ హించనున్నందున ప్రతి శాఖ తనకు అప్పగించిన బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, కేంద్రాల పరిసరాల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు అవసరమైన అదనపు బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కేంద్రాల పరిసరాల్లో నెట్, జిరాక్స్ సెంటర్లు తెరవకుండా జాగ్రత్త వహించాలి, లేబర్ డిపార్ట్మెంట్ వారు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ప్రథమ చికిత్స కిట్లుఅందుబాటులో ఉంచాలని, అవసరమైన చోట వైద్య సిబ్బందిని నియమించాలని సూచించారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు శాఖాపరమైన అధికారులను నియమించడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో మొత్తం 8 కంప్యూటర్ ఆధారిత పరీక్షా కేంద్రాల్లో 11,780 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అందులో కడపలో 5 కేంద్రాల్లో 9,469 మంది, ప్రొద్దుటూరులో 2 కేంద్రాల్లో 1,951 మంది, రాజంపేటలో ఒక కేంద్రంలో 360 మంది పరీక్షలకుహాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ రెండు విడతల్లో నిర్వహించబడతాయని, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో గంగయ్య, పోలీసు, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు పాల్గొన్నారు.


## తాడిచెట్టు పై నుండి పడి ఒకరికి తీవ్ర గాయాలు 108 లో ఎం జీ ఎం హాస్పిటల్ కు తరలింపు



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలానికి చెందిన కల్లెడ గ్రామానికి చెందిన మెడగాని రాజయ్య (55) సంవత్సరాలు తాడి చెట్టు పై నుండి కింద పడి తీవ్రంగా గాయపడగా గమ నించిన స్థానికులు 108 కు సమాచారం అందించగా స్పందించిన నెక్కొండ 108 అంబులెన్సు సకాలంలో చేరుకొని గాయపడిన అతనికి ప్రధమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎం జీ ఎం హాస్పిటల్ కు తరలించినట్టు 108 ఈ ఎం టి ఉపేందర్ పైలట్ సుమన్ తెలిపారు. వెంటనే స్పందించి సకాలంలో చేరుకొని చికిత్స అందించిన 108 సిబ్బంది ని అతని బంధువులు అభినందించారు.

## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



నిర్మల్ జిల్లా,జూలై 30,(విజన్ ఆంధ్ర); రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు, డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న, రోడ్లు వంతెనలు, చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలలోనికి పశు కాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, సిపివో గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు




వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు జరిగిన శిక్షణ గురువారంతో ముగిసినట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. ముగింపు కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు సులభతరమైన రీతిలో బోధించాలని అన్నారు. తరగతిగది బోధనను సులభతరం చేయుటకు మరియు బోధనలో నూతన ఒరవడిని నేర్చుకొనుటకు ఇలాంటి శిక్షణ తరగతులు అవసరమని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ లు గా ఉపాధ్యాయులు కిషోర్ , ప్రసాద్ , శ్రీధర్ వ్యవహరించారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వర్ష పరిస్థితులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 30,(విజన్ ఆంధ్ర ): ప్రస్తుతం కురుస్తున్న వర్ష పరిస్థితులలో ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటి గోడ కూలిన ఘటనలో గాయాలై చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఆర్.ఎం.ఓ. లు భీష్మ, శ్రీధర్, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కోటపల్లి మండలం ఆలుగాం గ్రామానికి చెందిన ఆత్రం మాంతయ్య ఇంటి గోడ కూలి ఇంటిలో ఉన్న ఆత్రం లక్ష్మి తలకు, ఆత్రం అనిల్ చేతికి గాయాలై మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత వర్ష పరిస్థితులలో ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్లకు తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సంరక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నకు భరోసా.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కొత్త ఊపు

**రూ.3.22 కోట్లతో రగుడు జంక్షన్ అభివృద్ధి పనులకు శ్రీకారం**
**చేనేత కార్మికులకు ఆర్డీ పాస్‌బుక్‌ల పంపిణీ..**
**రెండేళ్లలో రూ.1,360 కోట్లకు పైగా సాయం**
**నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి.. వస్త్ర పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం కృషి**





రాజన్న సిరిసిల్ల, జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): సిరిసిల్ల నేతన్నల సంక్షేమం, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేతన్నలకు నిరంతర ఉపాధి, భద్రత, బీమా, సంక్షేమ పథకాలు అందించడంతో పాటు చేనేత ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

రగుడు జంక్షన్‌కు ఆధునిక హంగులు : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద రూ. 3.22 కోట్లతో జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ, మోడల్ బస్‌షెల్టర్ల నిర్మాణ పనులను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ప్రారంభించారు.

అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో త్రిఫ్ట్ ఫండ్ పథకానికి సంబంధించిన ఆర్డీ పాస్‌బుక్‌లను అర్హులైన వస్త్ర పరిశ్రమ కార్మికులకు మంత్రులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

నేతన్నల కష్టానికి ప్రభుత్వం అండ : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సిరిసిల్ల అంటేనే చేనేతకు ప్రతీక అని, నేతన్నల కష్టానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. గత రెండేళ్లలో చేనేత రంగానికి రూ. 1,360 కోట్లకు పైగా నిధులు అందించామని తెలిపారు. నేతన్నలకు ఏడాది పొడవునా పని కల్పించడంతో పాటు భద్రత, బీమా, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు అవసరమైతే అధిక ధర చెల్లించి అయినా నాణ్యమైన చీరలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.

యార్న్ డిపో ఏర్పాటుతో చేనేత సహకార సంఘాలకు మరింత ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నేతన్నల సమస్యలను ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేతన్నల సంక్షేమానికి మరిన్ని చర్యలు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, నేతన్నల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాణ్యమైన చీరలకు సిరిసిల్ల చిరునామా : మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సిరిసిల్లలో నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు తయారవుతున్నాయని తెలిపారు. నేతన్నలకు పని కల్పిస్తూ మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నేతన్న, గీతన్న వేరు కాదని, సిరిసిల్ల నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిరిసిల్ల మోడల్ చీరను అందుబాటు ధరలో తయారు చేసి జీఐ ట్యాగ్ వచ్చేలా కృషి చేయాలని సూచించారు.

6.80 కోట్ల మీటర్ల చీరలకు ఆర్డర్లు : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వస్త్ర పరిశ్రమలో పేరుకుపోయిన బకాయిలను దశలవారీగా చెల్లించి నేతన్నల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు. 2024,25లో 6.80 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చి వేలాది మంది నేతన్నలకు ఎనిమిది నెలల పాటు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల మీటర్ల చీరల తయారీకి ఆర్డర్లు అందించగా, ఇప్పటికే దాదాపు కోటి మీటర్ల ఉత్పత్తి పూర్తయిందన్నారు. ఇప్పటివరకు రూ. 62 కోట్ల బిల్లులు చెల్లించామని, మరో మూడు కోట్లకు పైగా మీటర్ల చీరల ఉత్పత్తికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేతన్నలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

పవర్‌లూమ్‌లకు విద్యుత్ సబ్సిడీ : నేతన్నల అభ్యున్నతికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. 25 హెచ్‌పీ పవర్‌లూమ్‌లకు రూ. 2 విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం ద్వారా పరిశ్రమకు ఊతమిచ్చామని చెప్పారు. రూ. 50 కోట్లతో వేములవాడలో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సిరిసిల్ల కలెక్టరేట్ సర్కిల్ వద్ద రూ. 3 కోట్లతో వస్త్ర తయారీ వివిధ దశలను ప్రతిబింబించే ప్రత్యేక నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రగుడు బైపాస్ జంక్షన్ సుందరీకరణను కూడా నేతన్నల వృత్తి గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దుతున్నామని, నేతన్నలపై గౌరవం, ప్రేమకు ప్రతీకగా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

పండగలు, కార్యక్రమాల్లో సిరిసిల్ల చీరలకు ఆదరణ : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులు సేదతీరేలా గుడి చెరువు బండ్ పార్క్‌ను అభివృద్ధి చేసి ప్రారంభించామని తెలిపారు. రగుడు బైపాస్ జంక్షన్‌లో సుందరీకరణ, రోడ్డు విస్తరణ, రోడ్డు భద్రత చర్యలు చేపట్టామని చెప్పారు. వస్త్ర తయారీ ప్రక్రియలోని వివిధ దశలను ప్రజలకు తెలియజేసేలా ప్రత్యేక విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు.

గత ఏడాది సిరిసిల్లలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు నాణ్యతలో ప్రత్యేక గుర్తింపు పొందాయని, మహిళలు వాటిని పండగలు, ఇతర కార్యక్రమాల్లో ధరించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చీరల తయారీకి ఆర్డర్లు ఇచ్చిందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి. గితే, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ లో ఠాగూర్ సినిమా రిపీట్

**సరైన డాక్టర్లు లేక ఎస్వీఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ రోగి మృతి**
**ఆ హాస్పిటల్లో ఇదే సీను రెండుసార్లు రిపీట్**
**మధ్యాహ్నం మూడు గంటలకు చనిపోతే ఐదు గంటల వరకు బంధువులకు తెలపని వైనం**
**రోగి మృతితో ఎస్వీఆర్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత**
**రోగి మృతిపై బంధువుల ఆందోళన..**
**చికిత్సలో నిర్లక్ష్యమని ఆరోపణలు..**
**కళ్ళు తిరుగుతున్నాయంటూ వచ్చిన వ్యక్తికి స్టంట్ వేసి ప్రాణాలు తీసిన వైనం**



సూర్యాపేట జూలై 30 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీఆర్ ఆసుపత్రిలో ఠాగూర్ సినిమా రిపీట్ అయింది. నకిరేకల్ గ్రామానికి చెందిన పగిడిమర్రి మధుసూదన శర్మ వయసు 54 కళ్ళు తిరుగుతున్నాయని తెలపడంతో కుమార్తె శ్రీవల్లి మంగళవారం ఆసుపత్రికి తీసుకొని వచ్చింది ఆయనను పరిశీలించిన వైద్యులు స్టంట్ లు వేయాలని చెబుతూ ఆరోగ్యశ్రీకి దరఖాస్తు చేసుకోవాలని చెప్పగా కుటుంబ సభ్యులు ఆరోగ్యశ్రీ కి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం బుధవారం ఒక స్టంట్ వేయగా రోగి సహకరించకపోవడంతో తిరిగి మరో స్టంట్ ను కూడా వేయడం జరిగింది. బుధవారం మూడున్నర గంటల సమయంలో రోగి చనిపోతే కనీసం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఆసుపత్రి అంబులెన్స్ లో నకిరేకల్ పంపించడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు గురువారం ఎస్వీఆర్ ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. మా నాన్న మధ్యాహ్నం మూడున్నర గంటలకే చనిపోతే 5 గంటల వరకు మాకు చెప్పకుండా ఆ మందులు ఈ మందులు అంటూ తెప్పించారని అన్నారు. కాగా తమకు చనిపోయిన విషయాన్ని చెప్పకుండా తాము ఆసుపత్రిలో కట్టిన 80వేల రూపాయలు ఇచ్చి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు కిడ్నీ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్లు ఎలా చేస్తారని మా నాన్నకు ఆపరేషన్ చేసిన వైద్యురాలు లక్ష్మి శాలిని పేరు బోర్డుపై ఎక్కడ కూడా లేదన్నారు. మా నాన్న ప్రాణాన్ని తిరిగి ఇవ్వాలని లేదా మాకు నష్టపరిహారం చెల్లించాలని ఉన్నత అధికారులు స్పందించి ఆసుపత్రిని మూసివేయించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# ప్రతి పౌరుడు దేశ సమైక్యతను కాపాడాలి

**దేశభక్తి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య.**




నిజామాబాద్ జులై 30 ( విజన్ ఆంధ్ర): దేశ సమైక్యత, సౌభ్రతత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు. పరాయి దేశంతో పోరాడి ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నమని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య విద్యార్థులకు సూచించారు. అలాంటి దేశ సమైక్యత, సమగ్రత, సౌభ్రతత్వాన్ని ఐక్యతను చాటి చెప్పే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశభక్తిపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య, వయోజన విద్య ఉపసంచాలకులు. పురుషోత్తం పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు పోరాటాల ద్వారా పరాయి దేశంతో పోరాడి మనం స్వాతంత్రాన్ని సాధించు కున్నామని వెల్లడించారు. దేశ సమైక్యత, సౌభ్రతత్వం, ఐక్యత ప్రపంచ నలుమూలల చాటి చెప్పే బాధ్యత నేటి యువతతో పాటు చిన్న పెద్ద ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.. అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనిషి మేధస్సుకు కాదని ఇక్కడున్న దివ్యాంగ విద్యార్థులు నిదర్శనమన్నారు. ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని చెప్పారు. తమ పోలీస్ శాఖ తరపున సైతం తమ అంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ వారిని ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినం దించారు. అయితే అంధ మానసిక దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను పాటలను విన్న పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు.. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్విజ్, చిత్రలేఖనం, ఇతర పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ దివ్యంగ విద్యార్థుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ఒక ఆశయంతో ముందుకు సాగుతూ దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు సాధించి జిల్లాను జాతీయస్థాయిలో నిలిపారని తెలిపారు. అలాగే దేశ స్వాతంత్రాన్ని పురస్కరించుకొని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, వారి ప్రాణ త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను ప్రతి ఒక్కరిని శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం , 42 వ డివిజన్ కార్పొరేటర్ బెల్లల్ శశాంక్ రెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు దారం గంగాధర్, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాఠశాలల సిబ్బంది అంద విద్యార్థులు, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్, జూలై 30 : (విజన్ ఆంధ్ర )ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉండాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఆయన అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి జిల్లాలో భారీ వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధికారులతో సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఆటంకాలు ఏర్పడితే, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 220183 కు ఫోన్ చేసి సమాచారం తెలుపాలని ప్రజలకు సూచించారు. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్ద పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలని హితవు పలికారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరాకు, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న ప్రాంతాల మీదుగా రాకపోకలను ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్ళించాలన్నారు. ఇదిలాఉండగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను జిల్లాలో పక్కాగా నిర్వహించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా సమగ్ర పరిశీలన చేయాలని అన్నారు. అదేసమయంలో డబుల్ ఓట్లు, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఆర్ఓ గీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్

**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు: కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్, జులై 30 (విజన్ ఆంధ్ర): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టును, మత్తడి వాగు ప్రాజెక్టును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో గత 24 గంటల్లో సగటున 60 మి.మీ వర్షపాతం నమోదైందని, ఇచ్చోడ, బజార్‌హత్నూర్ ప్రాంతాల్లో అత్యధికంగా 10 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షం కురిసిందని కలెక్టర్ వెల్లడించారు. మత్తడి వాగు ప్రాజెక్టు నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో ఏ క్షణంలోనైనా గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే హెచ్చరించినట్లు కలెక్టర్ తెలిపారు. పొంగిపొర్లుతున్న వాగులు, లోలైన్ కాజ్‌వేల వద్ద ప్రమాదాలు జరగకుండా గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసుల భాగస్వామ్యంతో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఈ వర్షాల వేళ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్దకు చేపల వేటకు వెళ్లడం గానీ, యువత ప్రమాదకర రీతిలో రీల్స్ చేయడం గానీ చేయకూడదని, అలాంటి చర్యలపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే పాతపడిపోయిన, మట్టిగోడలు కలిగిన ప్రమాదకర ఇళ్లలో నివసిస్తున్న వారిని తక్షణమే గుర్తించి, వారిని బంధువుల ఇళ్లకు లేదా పంచాయతీల్లో ఏర్పాటు చేసే తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 12 గంటల పాటు జిల్లా రెడ్ జోన్ పరిధిలోనే ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1939 లేదా 100 నంబర్‌కు సంప్రదించాలని, జిల్లా యంత్రాంగం నిరంతరం సహాయక చర్యలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్వో పై దాడి హేయమైన చర్య

**రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం**



బద్వేలు, జూలై 30 (విజన్ ఆంధ్ర) చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలం మోటు మల్లెల గ్రామం వీఆర్వో దామోదరంపై అధికార పార్టీకి చెందిన సుందరం అను స్థానిక నాయకుడు తహసిల్దార్ సమక్షంలో కార్యాలయంలోనే వీఆర్వోను దురుసుగా మాట్లాడుతూ అతనిపై దాడి చేసి గాయపరచడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జేఏసీ) రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు దాడి చేసిన వ్యక్తిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనీ అతనిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామంలోరి సర్వే విషయమై తహసిల్దార్ కార్యాలయం నందు ఒకవైపు రైతులతో మాట్లాడుతుంటే సుందర అను వ్యక్తి వీఆర్వోను తీవ్ర పదజాలంతో దూషిస్తూ దుర్భాసలాడి మీద పడి కొట్టడం దేనికి సంకేతం అని ఆయన ఘాటుగా స్పందించారు ప్రస్తుతం రాష్ట్రంలో విఆర్వోలు తీవ్రపనివారంతో ఒత్తిడి లోన్ అవుతూ ప్రభుత్వ విధులు నిర్వహిస్తుంటే సహకరించాల్సిన వారే ఇలా చేయడం తగదని ఆయన అన్నారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నాగోల్ పీఎస్‌కు నూతన ఇద్దరు ఎస్సైలు



ఎల్బీనగర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): నాగోల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్లు సూర్య నాయక్, మమతారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సమక్షంలో వారు రిపోర్ట్ చేయగా, విధుల బాధ్యతలను అప్పగించారు. 2014 బ్యాచ్‌కు చెందిన సూర్య నాయక్ గతంలో చిక్కడపల్లి, బేగంపేట, తిరుమలగిరి, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్లతో పాటు మల్కాజిగిరి ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించారు. రోడ్డు భద్రత విభాగానికి బదిలీ అయిన ఎస్సై వేణుగోపాల్ స్థానంలో 2024 బ్యాచ్‌కు చెందిన మమతారెడ్డి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ నుంచి నాగోల్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు అధికారులను సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అభినందించి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా విధులు నిర్వహించాలని సూచించారు.

## ఆఫీసర్ కాలనీ పార్క్ నంబర్-1కి సంబంధించి కాలనీ వాసులకు అనుకూ లంగా హైకోర్టు ఉత్తర్వులు జారీ

### : కాలనీ ప్రెసిడెంట్ మహా పాత్ర వెల్లడి



మల్కాజిగిరి, జులై 30,(విజన్ ఆంధ్ర): ఆఫీసర్ కాలనీలోని పార్క్ నంబర్-1కి సంబంధించి తెలంగాణ హైకోర్టు కాలనీ వాసులకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆ కాలనీ ప్రెసిడెంట్ మహాపాత్ర తెలిపారు. కాలనీ పార్కు భూముల సమస్యకు సంబంధించి దాదాపు 16 ఏళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత తెలంగాణ హైకోర్టు 25 జూన్ 26న తమ కాలనీకి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ఇది నిజంగా మనందరికీ



మైలురాయి, చారిత్రాత్మక విజయం అన్నారు. తను జనవరి 2023లో కాలనీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, కాలనీ పార్కు రక్షణ, పునరుద్ధరణకు ప్రాధాన్యత నిచ్చానని చెప్పారు. కాలనీ వాసుల అందరి మద్దతుతో కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను తాను దృఢ సంకల్పంతో పరిష్కరించా నని తెలిపారు. కేసును పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత, నేను డ్రాఫ్ట్ దాఖలు చేసిన పాత కేసును కొనసాగించాలని సీనియర్ న్యాయవాది శ దీపక్ భట్టాచార్జీని అభ్యర్థిం చానని చెప్పారు. కన్వల్జిత్ సింగ్ ఇందులో మా అనోన్ యేషన్ కూడా ఒక పార్టీ. ఆ రిట్ పిటిషన్‌లో ప్రస్తుత ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. అతను ఈ విషయాన్ని గట్టిగా వాదించారు, కోర్టు ముందు వాస్తవాలను సమర్పించాడన్నారు. అతని ప్రయత్నాలు, విలువైన చట్టపరమైన మార్గదర్శకత్వం, నిబద్ధత కోసం మేము పని చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కాలనీలో పార్కును రక్షించడానికి అనేక సంవత్సరాలుగా వివిధ శాఖలు, ఏజెన్సీలు, ఇతర మార్గాల ద్వారా చిత్త శుద్ధితో కృషి చేసిన పూర్వ కమిటీలకు, స్థానికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం మనందరిది. ఎన్నో ఏళ్లుగా స్థానికులందరి సమిష్టి కృషి, పట్టుదల, ఆందోళనల ఫలితం అన్నారు.మా తరుపరి దశ జీహెచ్ఎంసీ కమిషనర్‌ను సంప్రదించి, నివాసితులందరికీ ప్రయోజనం కోసం కాలనీ పార్క్ యొక్క సరైన అభివృద్ధి, రక్షణ, సుందరీ కరణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పొరపా టున మంజూరైన బహుళ అంతస్తుల భవనం యొక్క ప్లాన్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలను అమలు చేయడమేనన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఈ ముఖ్యమైన ప్రయత్నానికి మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ మహాపాత్ర మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 30 (విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి, ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆత్మకూర్, అమరచింత మండలాల ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండలాల్లో గుడిసెల్లో ఉంటున్న వారిని పూర్తిగా ధృవీకరించి, అర్హుల జాబితాను ప్రభుత్వ లాగిన్‌లో పంపాలని సూచించారు. మంజూరై ఇంకా నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను వెంటనే పనులు మొదలుపెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని, ఆసక్తి చూపని వారి మంజూరును రద్దు చేసి మరో అర్హులకు కేటాయించాలని ఆదేశించారు. **పాఠశాల, సీహెచ్‌సీ సందర్శన** : అనంతరం ఆత్మకూర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ప్రోత్సహించారు. ఆత్మకూర్‌లో ప్రతిపాదిత కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ స్థలం, మ్యాపను పరిశీలించి పనులు వెంటనే ప్రారంభించాలని ఇంజనీర్లకు సూచించారు. అదే పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బైని జానకమ్మ ఇంటిని, నిర్మాణంలో ఉన్న నమూనా గృహాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విఠోబా, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎంజేపీ బీసీ గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

### బైపిసి గ్రూప్‌కు 12 సీట్లు ,450+ మార్కులకు ప్రాధాన్యం

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 30 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా భగత్ సింగ్ నగర్‌లోని ఎంజేపీ బీసీ గురుకుల జూనియర్ కళాశాలలు చిట్యాల, కదుకుంట్లల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూప్‌లో మిగిలిన 12 సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.గురువయ్య గౌడ్ తెలిపారు. ఆగస్టు 1, 2026 న ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అడ్మిషన్లు జరుగుతాయని డిసిఓ శ్రీ శ్రీవేణి వెల్లడించారు. 10వ తరగతిలో 450 మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా సంబంధిత కళాశాలకు హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని సూచించారు.

## 'సర్' ప్రక్రియ... పకడ్బందీగా వెరిఫికేషన్ చేయాలి

### : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, జులై 30,(విజన్ ఆంధ్ర): స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియకు గడువు తక్కువ ఉన్నందున పకడ్బందీగా వెరిఫికేషన్ చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన,రామచంద్రయ్య కాలనీలో నిర్వహించిన స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను పరిశీలించారు. 9 పోలింగ్ బూతులకు సంబంధించిన సర్ ప్రక్రియ వివరాలను బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మరణించిన, శాశ్వతంగా మారిన సకిలీ ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా అర్హులైన పౌరులు వదిలి పెట్టకుండా చూసుకోవాలన్నారు. బి ఎల్ ఏ లను కూడా వారి పని తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మోసిన్ జనార్ధన్, దేవయ్య గౌడ్, ప్రభాకర్, కన్నామురళి గౌడ్, అనిల్, ప్రకాష్ గౌడ్, రాజు, బివిఎల్‌లు తిరుపతి, సంతోష్, జాన్,రాధా, లక్ష్మి దేవి, ధనలక్ష్మి, పుష్పలత, చంద్రకళ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనుల్లో రాజకీయాలకు తావు లేదు

### పార్టీలకతీతంగా సేవ చేయాలి : ఎమ్మెల్యే మేఘారెడ్డి





వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 30 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయాలు, పార్టీలకు స్థానం లేదని, అధికారులు పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. గురువారం వనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల ప్రధాన బాధ్యత అని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా, విత్తనాలు, పశు వైద్య వ్యాక్సిన్లు సకాలంలో రైతులకు అందించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం, మధ్యాహ్న భోజనంలో నాణ్యత, డైనింగ్ హాళ్లు, అదనపు తరగతి గదుల ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలి. లబ్ధిదారులకు మట్టి, ఇసుక సరఫరాలో ఆటంకాలు ఉండొద్దు. కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి. కొత్త ఆయకట్టుకు సాగునీరు, ఎంజే-4 ప్రాజెక్టు భూ బాధిత రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి. సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, పీహెచ్‌సీల్లో మందుల కొరత లేకుండా చూడాలి. జిల్లా ఆసుపత్రిలో రూ. 1.50 కోట్లతో ఏర్పాటైన సీటీ స్కాన్, 12 రకాల పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యుత్ అంతరాయాలు, వీధి దీపాల పర్యవేక్షణ, తాగునీటి పైపులైన్ల మరమ్మతులు తక్షణం పూర్తి చేయాలి. ఇకపై ప్రతి 45 రోజులకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని, సమావేశ అజెండాను 15 రోజుల ముందే సభ్యులకు ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణలకు వేదికగా"స్టార్ట్ అప్ కడప"

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప,జులై 30 (విజన్ ఆంధ్ర)సరికొత్త ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలకు వేదికగా జిల్లా యువతను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో కలిసి నిర్మాణ పనులను పూర్తి చేసుకుని చకచకా జరుగుతున్న ఫినిషింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవనం బాహ్య నిర్మాణ పనులను వారంలోపు పూర్తి చేసి, వెంటనే అంతర్గత సదుపాయాల ఏర్పాటును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు.ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్టప్ ఆవిర్భవించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా "స్టార్ట్ అప్ కడప"రూపుదిద్దుకుంటోందన్నారు.ఇది కేవలం ఒక భవనం కాదని యువత ఆలోచనలకు, ఆవిష్కరణలకు,కొత్త వ్యాపారాల ఆరంభానికి బలమైన వేదికగా నిలవనుందన్నారు. ఈ కేంద్రం ద్వారా స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలకు అవసరమైన మార్గదర్శకత్వం, ఆధునిక సదుపాయాలు, ప్రోత్సాహం లభిస్తాయని తెలిపారు. కడపను పారిశ్రామిక అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.నిర్మాణ పనుల పరిశీలనలో కేఎంసీ కమిషనర్ భవానీ ప్రసాద్, హౌసింగ్ ఇంజనీర్లు, ఏడీపీ యంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 30 (విజన్ ఆంధ్ర): ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఇరిగేషన్ ఇంజనీర్లు, ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ ఎస్. తిరుపతయ్యతో కలిసి భూసేకరణ పురోగతి, ఎవాంతరాలపై సమీక్ష నిర్వహించారు. గణప సముద్రం, జంగమాయపల్లి, బుద్ధారం, దావాజిపల్లి ఇరిగేషన్ కెనాల్ భూసేకరణ పనులపై ఇంజనీర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ చేయాల్సిన ప్రాంతాలను వెంటనే సర్వే చేసి, సాధ్యమైనంత త్వరగా అవార్డు పాస్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంగనేనిపల్లి, దావాజిపల్లి రైతులతో చర్చించి ఒప్పించాలన్నారు. జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన



భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్, సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీ, డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తాం

### మదనాపూర్ కాలనిని సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 30 (విజన్ ఆంధ్ర): డబుల్ బెడ్‌రూం గృహాల కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హామీ ఇచ్చారు. గురువారం ఆయన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్‌తో కలిసి వనపర్తి జిల్లా మదనాపూర్ డబుల్ బెడ్‌రూం కాలనీని సందర్శించారు. కాలనీలోని వసతులు, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డబుల్ బెడ్‌రూం కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విఠోబా, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ పరవళ్ళు ..జూరాల ప్రాజెక్టుకు పెరిగిన వరద..

### అర్ధరాత్రి దాటిన తర్వాత పది గేట్లు ఎత్తివేత

### అన్నదాతల కళ్లలో ఆనందం

గద్వాల జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): జూరాలకు వరద తీవ్రత పెరిగిన నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో అధికారులు పది గేట్లు ఎత్తివేశారు. గత వారం రోజులుగా కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో నారాయణపురం మీదుగా 30 వేల క్యూసెక్కుల జలాలు జూరాలకు చేరుతూ వచ్చాయి.కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలలో పుష్కలంగా వర్షాలు కురుస్తుండడంతో బుధవారం 1, 35,620 క్యూసెక్కుల దిగువకు విడుదల చేయడం, బీమా నుంచి 60 వేల క్యూసెక్కుల జలాలు వస్తూ ఉండడంతో దాదాపుగా రెండు లక్షల క్యూసెక్కుల నీరు ఉజ్జని నియోజకవర్గం తంగడి వద్ద ఉమ్మడి పాలమూరు జిల్లాలో కృష్ణా నదికి వచ్చి చేరుతున్నాయి. దీనితోపాటు జూరాల ఎగువ భాగంలోను గత రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద తీవ్రత మరింతగా పెరిగింది. దీంతో జూరాల ప్రాజెక్టు కు సంబంధించి ముందస్తు జాగ్రత్తగా గురువారం తెల్లవారుజామున



పది గేట్లు ఎత్తివేసి 44,254 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ మధ్యాహ్నం వరద తీవ్రత పెరగనున్న నేపథ్యంలో జూరాల వద్ద గేట్లను ఎత్తివేసే అవకాశం ఉంది. బీమాకు 1300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ 492, నెట్టెంపాడు 1044 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తున్నారు. ఆర్డీఎస్ కు నీటిని విడుదల చేయాల్సి ఉంది.


## వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అనుమతి లేకుండా అధికారులు సెలవులో వెళ్ళరాదు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, జులై 30 విజన్ ఆంధ్ర : రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, జిల్లాలోనూ వర్షాలు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారుముఖ్యంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారుపాత, శిథిలావస్థలో ఉన్న భవనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట్ల జేసీబీలు, రెస్క్యూ వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. వరదలుగా ఉన్న విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏఈలతో సమన్వయం చేసుకుని నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8782997247ను ప్రజలకు, ప్రజాప్రతినిధులకు విస్తృతంగా తెలియజేయాలి. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఈ నంబర్‌కు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వైద్యాధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌వోతో సమన్వయం చేసుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, అత్యవసర వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. రహదారులకు జరిగిన నష్టంపై పంచాయతీరాజ్ అధికారులు వెంటనే నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ రహదారులు, కల్వర్టులు, వంతెనలు ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టంపై రోడ్లు భవనాల శాఖ అధికారులు నివేదిక సమర్పించాలని అన్నారు. పంట నష్టాలను నమోదు చేయాలని, అలాగే పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కలిసి అవసరమైనా చోట పశువుల రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. వర్షం కారణంగా ప్రమాదకరంగా పారుతున్న నీటి కాలువల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, నీటి ప్రవాహానికి సంబంధించిన ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు ఎవరూ ముందస్తు అనుమతి లేకుండా సెలవులో వెళ్లరాదని, అందరూ తప్పనిసరిగా వారు పని చేస్తున్న హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారుపాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## ధరూర్ సర్పంచ్‌కు భరోసా..

### -సర్పంచ్ విజయ్‌ను నివాసంలో పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల జూలై 30 ( విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలైన ధరూర్ గ్రామ సర్పంచ్ డి.ఆర్. విజయ్‌ను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల కాలు జారిపడటంతో విజయ్ చేతికి తీవ్ర ఫ్రాక్చర్ అయి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల, నేరుగా సర్పంచ్ నివాసానికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి అవసరమైన మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. విజయ్ త్వరగా కోలుకోవా లని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకుడు అజయ్, పలువురు

## పొద్దుటూరు పరిధిలో 7 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు

### ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న కారు, మోటారు సైకిల్ సీజ్

ప్రొద్దుటూరు, జులై 30 (విజన్ ఆంధ్ర) జిల్లా లోని పొద్దుటూరు పరిధిలో కారులో తరలిస్తున్న 7 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి, అక్రమ రవాణాకు ఉపయోగించిన కారును, పైలెట్ గా వ్యవహరించిన మోటారు సైకిల్ లను సీజ్ చేశారు.టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు అదే శాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ కడప జిల్లా బసాపురం వద్ద లోడింగ్ పాయింట్లను తనిఖీ చేపట్టగా గురువారం తెల్లవారుజామున ఖాజీపేట సెక్షన్ పత్తూరు అటవీ ప్రాంతంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఆ సమయంలో నాగుపల్లె వైపు నుంచి ఒక మోటారు సైకిల్, మరో కారు వేగంగా వస్తూ కనిపించాయని తనిఖీ చేస్తున్న టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి వాహనాలు ఆపి దిగి పారిపోవడానికి ప్రయత్నించారని సిబ్బంది



వారిని వెంబడించిన ముగ్గురినీ పట్టుకోగలిగామని కారులో తనిఖీ చేయగా 7ఎర్రచందనం దుంగలు లభించాయని పట్టుబట్టిన వారు కడప, తిరుపతి జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. కారు, మోటారు సైకిల్ తో సహా ముగ్గురు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించామన్నారు పట్టుబడిన వారిని డీఎస్పీ వి.శ్రీనివాసులు రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ విచారించారు. ఈ కేసును సీఐ ఖాదర్ బాషా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు

# డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మిద్దాం

**తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ పీవీ. పద్మజ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**చెడు వ్యసనాలను దూరంగా తరిమేద్దాం**

**వ్యసనాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే**

**బంగారు భవిష్యత్తు కోసం యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలి**

**ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారాలి**





నారాయణపేట, జూలై 30 (విజన్ ఆంధ్ర) : డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నుండి సమాజాన్ని విముక్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా ముందుకు రావాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.వి. పద్మజ, జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ లు పిలుపునిచ్చారు.

తెలంగాణ ఈగల్ ఫోర్స్, నారాయణపేట జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో డ్రగ్స్ వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.వి. పద్మజ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.వి. పద్మజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత తమ జీవిత లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితులు లేదా పరిచయస్తుల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిసినా, విక్రయిస్తున్నట్లు గమనించినా వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగం లేదా విక్రయం జరిగినట్లు గుర్తిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలవాటుకు గురైన విద్యార్థులను గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని విద్యార్థులకు సూచించారు. ఒక్కసారి తీసుకుంటే ఎవరికీ తెలియదు అనే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల సహకారంతో పోలీసు శాఖ అక్రమ మాదకద్రవ్యాల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతోందన్నారు. డ్రగ్స్‌కు ప్రోత్సహించే వారు నిజమైన స్నేహితులు కాదని, చెడు అలవాట్లకు లేదు అని చెప్పగలిగే ధైర్యమే నిజమైన వ్యక్తిత్వమని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా లేదా విక్రయిస్తున్నా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా నిలవాలని, తమ తోటి విద్యార్థులను కూడా వ్యసనాలకు దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ రాష్ట్ర ఈగల్ ఫోర్స్ బృందం డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతరం ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అనేవి దేశ భవిష్యత్తును నాశనం చేసే టెర్రరిజానికి సమానమైన మహమ్మారి అని పేర్కొన్నారు. యువత అధికంగా ఉన్న భారతదేశాన్ని బలహీనపరచడానికి డ్రగ్స్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణుబాంబులు అవసరం లేదని, ఆ దేశ యువతను చెడు వ్యసనాలకు బానిస చేస్తే చాలని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన యువత వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటారని, దేశ అభివృద్ధిపైనా దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. డ్రగ్స్ జాతీయ భద్రతకు కూడా ముప్పుగా మారుతున్నాయని, అందువల్ల విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండి తమ జీవిత లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్స్‌గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. డ్రగ్స్‌ను ఒక్కసారి తాకినా జీవితాంతం దాని దుష్పరిణామాలు వెంటాడే ప్రమాదం ఉందని, అందువల్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ సమాజాన్ని కాపాడే యోధులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నారాయణ పేట మండలం లోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ ( రీహాబీటేషన్) ను ఈగల్ ఫోర్స్ ఎస్పీ పీ.వి పద్మజ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ లు పరిశీలించి డ్రగ్స్ అడిక్షన్ కు గురైన యువకులతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఈగల్ ఫోర్స్ ఎస్పీ పద్మజ జిల్లాలో డ్రగ్స్, గంజాయి అంశంపై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో డ్రగ్స్ అమ్ముతున్న వినియోగిస్తున్న సరఫరా చేస్తున్న వ్యక్తులపై నిఘా ఉంచి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, విరివిగా డ్రగ్స్ కిట్లతో తనిఖీలు నిర్వహించాలని ఎవరైనా బాధితులు ఉంటే వారిని డీ అడిక్షన్ సెంటర్కు పంపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇన్‌చార్జి డీఎస్పీ బుచ్చయ్య, డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, సైదులు, భగవంత్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ కళ్యాణం మహోత్సవ కార్యక్రమాల ఆహ్వాన పత్రికను తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అందజేసిన కొండ దేవయ్య పటేల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 30: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, మున్నూరు కాపుకులబాంధవ్యులందరికీ హృదయపూర్వక గురుపూర్ణిమశు భాకాంక్షలు. గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని గత రెండు రోజులుగా మహానంది శ్రీ మహానందీశ్వర స్వామివారు, ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారు, తిరుమల శ్రీ వరాహస్వామివారు, శ్రీ వేంకటేశ్వర స్వామివారు, జాపాలిశ్రీఆంజనేయస్వామివారు, శ్రీసాయి బాబాఆలయాలనుదర్శించుకుని వారి దివ్య ఆశీస్సులు పొందడం నా జీవితంలో ఒక అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిగానిలిచింది. ఈ సందర్భంగా ఆగస్టు 23, ఆదివారం, ఉదయం 10 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో జరగనున్న శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు (కాపు) నిత్యాన్నదాన సత్రం అదనపు గదుల ప్రారంభోత్సవం, శివ కళ్యాణ మహోత్సవం కార్యక్రమాల ఆహ్వాన పత్రికను మహానంది శ్రీ మహానందీశ్వర స్వామివారి పాదాల చెంత, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేకపూజలునిర్వహించడం జరిగింది. 2014 సంవత్సరంలో మున్నూరు కాపు కుల బాంధవ్యులు, దాతల సహకారంతోనిర్మించబడిన 72 గదుల శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం ప్రారంభించడం జరగింది అ రోజు నుండి ఈ రోజు వరకు రాజన్న దర్శనార్థం వచ్చిన మున్నూరు కాపు కుల బాంధవ్యులకు వసతి బోజన సేవా కార్యక్రమాలనునిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా దాతల సహకారం తో సేవలుఅందిస్తున్నాం. పన్నెండు సంవత్సరాల విజయవంతమైన సేవా ప్రస్థానాన్నిపురస్కరించుకుని ఈ ఏడాది అదనంగా 30 గదుల నిర్మాణం చేపట్టగా, తొలి దశలో రెండు అంతస్తుల ఆదనపు గదుల నిర్మాణం పూర్తయింది. ఈ నూతన గదుల ప్రారంభోత్సవం శివ కల్యాణమహోత్సవం ఆగస్టు 23న కుల బాంధవ్యుల సమక్షంలో ఘనంగానిర్వహించబడుతుంది. లోకక్షేమం, సమాజ శ్రేయస్సు, మున్నూరు కాపు సమాజ ఐక్యత, సేవా కార్యక్రమాలు నిరంతరంవిజయవంతంగా కొనసాగాలని, డాక్టర్ కొండ దేవయ్య పటేల్ వేంకటేశ్వర స్వామివారు, శ్రీ రాజరాజేశ్వర స్వామివారు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, శ్రీ అయ్యప్ప స్వామివారు, శ్రీ షిర్డీ సాయిబాబా వారి దివ్య కృపాకటాక్షాలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

### గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు



గద్వాల జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): గద్వాల మండలంలోని బసల్ చెరువు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పంట కుంటలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పంట కుంటల నిర్మాణ నాణ్యత, నిర్వహణ, రైతులకు అందుతున్న ప్రయోజనాలను క్షుణ్ణంగా పరిశీలించి, పనులు నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం పుటాన్‌పల్లి సమీపంలోని గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, వసతి, భోజన సౌకర్యాలు, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను మెరుగుపరచాలని, పాఠశాల నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సంక్షేమ సదుపాయాలు వారికి పూర్తి స్థాయిలో అందేలా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణలోపమే కల్తీ పాల దందాకు మూలం.....!

- అధికారుల కనుసైగల్లో నడుస్తున్నహో హో కల్తీ పాలదందా....!
- పర్యవేక్షణ లోపంతో రెచ్చిపోతున్న కల్తీ పాలహో వ్యాపారం....
- ఆహార భద్రత చట్టం కాగితాలకే పరిమితమా...?




సిద్దిపేటహోహోజులై 30 ( విజన్ ఆంధ్ర ) : హోహెరిటేజ్, ప్రియా మిల్క్, విజయ్ పాలు, కరీంనగర్ డైరి వంటి మరెన్నో ప్రైవెట్‌హోహోసంస్థలు, రాష్టవ్యాప్తంగా ఉన్న పట్టణ, నగర, పల్లె, గ్రామీణ ప్రజలకు నాన్యమైన పాలను అందించేందుకు నిల్వ ఉంచే ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసాయి. ఆయా సంస్థలు,హోహోహోగ్రామీణ ప్రాంతాలహోహోపాడి పశువుల నుండి స్వచ్ఛమైన పాలను సేకరించి పొందుటకు, ఏజెన్సీ తరహాలోహోహోకొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశం కల్పించి, వారి ద్వారా స్వచ్ఛమైన పాలను సేకరించుటకు నియమించుకున్నాయి. అయితే ఇక్కడ ఏజెన్సీ తరహాలో పాలను సేకరిస్తున్నహోహోవ్యాపారులుహోహోపాడి రైతుల నుండి సేకరించిన స్వచ్ఛమైన పాలల్లో ప్రాణంతకమైన కెమికల్ పౌడర్ ను కలిపి ఆయా సంస్థలకు పంపించి ప్రజలను రోగాల బారి న పడేవిధంగా చేస్తున్నారని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలోని స్థానిక ప్రజలు బలంగా ఆరోపిస్తున్నారు.




నాణ్యతలేని కల్తీ పాల వ్యాపారం రోజురోజు విజృంభిస్తుంది. ఇక్కడి వ్యవహారమంత జిల్లా సంబంధిత అధికారులకు తెలిసి కూడా హోనిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ లో కల్తీ పాలు సేవించి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చూసిన ప్రజలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన విషయంపై ప్రత్యేక్కించిహోహోచెప్పనక్కరలేదనే అనవచ్చు. హోహోఆంధ్రప్రదేశ్ లో ఎదురైనా తీరుగా తెలంగాణలోని సిద్దిపేట జిల్లా హోగజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రం నుండి సరఫరా అవుతున్న కల్తీ పాలతో రాష్ట్ర ప్రజల ప్రాణాలపైకి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనాహోహోఉందన్న ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో ఏర్పాటైనా పాల ఉత్పత్తి ఏజెన్సీ వ్యాపారులు సేకరించిన పాలను ఆయా సంస్థలకు తరలించే అరగంట ముందు పాల నాణ్యత కోల్పోకుండా గంటల తరబడి ఉండేందుకు, ఆయా సంస్థలకు అనుమానలకు తావివ్వకుండా కెమికల్ పౌడర్ ను కలిపిహోహోకల్తీ పాల విక్రయంను గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఇక్కడ ఏర్పటైనా కేంద్రాలపైహోహోటాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి కల్తీ రాయులనుండి విష పూరీతమైన పాలను విక్రయించకుండా అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**విచ్చలవిడిగా కల్తీ పాల సరఫరా....!**

పల్లె నుండి మొదలుకొని పట్నందాకా నివసించే ప్రజలకుహోహోరసయనాలతో కలిసి ఉన్న నాసిరకం పాలను బహిరంగంగానే సరఫరా చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. తెల్లవారుజామునే ఇంటింటికి చేరుతున్న పాలల్లోహోహోనాన్యతలో లోపాలు ఉన్నాయన్న విషయం తెలిసినప్పటికిహోహోజిల్లాహోహోఆహర భద్రత అధికారులు అటువైపు చూసినపపానలేదని స్థానిక ప్రజలు ఆరోపణలు వెలువెత్తుతున్నారు. ఈ కల్తీ పాల వ్యాపారులు చాకచక్యంగా ఎవరికీ అనుమానాలకు తావివ్వకుండాహోహోతెలంగాణ రాష్టంలో ఉన్న కొన్ని డెయిరీ ఫాముల సంస్థల పేరును పెట్టుకొని ఇతర రాష్టలకు సంబందించిన పాలను సైతం విక్రయిస్తున్నారు.

**ఈ పాల నాణ్యత ఎంత...? వాటి పరిణామం ఎంత..?**

ఏ డెయిరీ పాలు ఎంత ప్రమాణంలోహోహోకల్తీ అవుతున్నాయనేది ప్రతి రోజు పరీక్షలు నిర్వహించవలసిన అధికారుల జాడ ఇక్కడ కనిపించకపోవడంపైహోహోఆంతర్యామేమిటోహోహోఅంతుచిక్కడంలేదాంటున్నారు ప్రజలు. పాల సేకరణ కేంద్రాలను నిర్వహిస్తున్న వారితో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నారేమోనని కూడా అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు స్థానిక ప్రజలు.

**ఆహార భద్రత రక్షణ అధికారుల తనిఖీలు లేవుకనుకే పోలీసుల జాడలేదు...!**

హోహోసిద్దిపేట జిల్లాలో ఆహర భద్రత రక్షణ అధికారుల ఒకటి రెండు సార్లు హోటల్లలోహోహోతనిఖీలు చేపట్టిహోహోహడావిడి చేసి సుమారు రెండేళ్లు కావస్తుంది. అప్పటినుండి ఇప్పటి వరకు ఎక్కడ ఎలాంటి తనిఖీలు కానరాలేదు అంటున్నారు ప్రజలు. అక్రమ కల్తీ పాలతో పాటు ఆహారం విక్రయిస్తున్న వారి వెనుకహోహోరాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే సాకుతోహోహోచర్యలకు వెనుకాడుతున్నారని ప్రజారోపణలు వెలువెత్తుతున్నాయి.

**అధికారులకు అంత గొప్యం ఎందుకు...?**

గత సంవత్సరంనర క్రితం చేపట్టిన తనిఖీలోహోహోఎన్ని రకాల ఆహారా నమూనాలను సేకరించిన్నారు, ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎన్ని హోటల్లు,హోహోకర్రీ పాయింట్స్, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను మూసివేసినారన్నహోహోవివరాలను బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచడం వెనుకహోహోఅధికారులపై ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమయే విదంగా ఉన్నాయని అంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా మాముళ్ల మత్తును వీడి కల్తీ పాలు, ఆహర పదార్థాలను విక్రయిస్తున్న అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు స్థానిక ప్రజలు.

## జిల్లాలో ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలి

**విద్యారంగ అభివృద్ధికి పిఆర్టియు ప్రత్యేక కృషి**

**పి ఆర్ పి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి**

నారాయణపేట, జులై 30 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలని నారాయణపేట పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కృష్ణ మండలంలో పిఆర్టియు టీఎస్ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను ప్రభుత్వం అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే సీపీస్ రద్దు, పి ఆర్ సి, డి ఎ , ల మంజూరు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందనిఅన్నారు. ముమ్మరంగా కొనసాగిన సభ్యత్వ నమోదులో మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం.ఆర్. అజయ్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు తిరుమల రావు, చంద్ర శేఖర్, పి శ్రీనివాస్,అర్జున్,పి రాఘవేంద్ర,రామకృష్ణ,రమేష్,అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,కిశోర్ కుమార్,సంతోషి ఉపాధ్యాయులు, కుర్మన్న, తిమ్మప్ప, శ్రీనివాస్, నాగరాజు, ఆనంద, రాజన్న,షాహీన్,టి రేణుక,రేణుకదేవి, రంగారావు, అర్చన, స్వాతి,




గీత,నర్సిములు,ఉషా,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,రామకృష్ణ,నరసింహా, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, అమృత, ఆస్మా,జ్యోతి,కళ్యాణి,రుషిక,సుష్మా,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం..

# తాగునీటికి నీటి నిల్వలు

**రిజర్వాయర్ల నీటిని వచ్చే జూలై వరకు కాపాడాలి**
**రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన..**
**ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం**
**అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు**
**కార్యాచరణ చేపట్టాలి: మంత్రి తుమ్మల**

రాజన్న సిరిసిల్ల, జూలై 30 జులై 30 (విజన్ ఆంధ్ర): సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని పంటల సాగుకు కాకుండా ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించేలా వచ్చే ఏడాది జూలై వరకు పక్కా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం రూపొందించిన ఎల్‌నినో కార్యాచరణ ప్రణాళికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'తెలంగాణ జలసిరి' పోస్టర్లను మంత్రులు ఆవిష్కరించారు.
**రిజర్వాయర్ల నీరు తాగునీటికే :** జిల్లాలోని రిజర్వాయర్ల సంఖ్య, ప్రస్తుత నీటిమట్టాలు, పంటల సాగు విస్తీర్ణం, మిషన్ భగీరథ నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి అధికారులను అడిగి



తెలుసుకున్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం దక్షిణ భారతదేశంపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, వర్షపాతం తగ్గే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటిని వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి అవసరాలకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.
**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు :** గత రెండు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో పంటల సాగు తగ్గిందని మంత్రి తెలిపారు. ఆగస్టులో ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. ఆరుతడి, స్వల్పకాలిక పంటలు, పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.
**ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత :** గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం రెండు మీటర్లకు పైగా పడిపోయిందని మంత్రి వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ జలసిరి కింద బోర్‌వెల్ రీచార్జ్ పనులు, ఫామ్ పాండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.
**మిషన్ భగీరథకు పక్కా ప్రణాళిక :** తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. రిజర్వాయర్ల నుంచి నీటిని పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు, పంపింగ్‌కు అవసరమైన అదనపు మోటార్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు.
నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని, ఎరువుల కొరతపై అసత్య ప్రచారాలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రతి అంశంపై పోలీసులు దృష్టి సారించాలని ఆదేశించారు.
**78 వేల ఎకరాల్లోనే సాగు :** జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తాగునీటి సరఫరాకు శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయం కీలకమని పేర్కొన్నారు. గత ఏడాది జిల్లాలో 1.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 78 వేల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతు భరోసా పొందుతున్న రైతులకు ఫోన్ సందేశాల ద్వారా సమాచారం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టులో సాగు చేసే పంటలపై ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించామని, మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు 1,500 ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 400 ఎకరాల్లో సాగు పూర్తి చేసినట్లు వెల్లడించారు.
**సమన్వయంతో ముందుకు :** సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే.ఎస్.బీ. కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రక్కసిపై ఉక్కుపాదం

**విద్యార్థినులు తప్పకుండా హెచ్‌పి వి. వ్యాక్సిన్‌వేయించుకోవాలి**



గద్వాల జూలై 30 ( విజన్ ఆంధ్ర బ్యూరో): ఆడపడుచుల ప్రాణాలను ఊపిరి ఉండగానే తీస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రక్కసిపై జోగులాంబ గద్వాల్ జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ముక్కుపచ్చలారని 14 ఏళ్ల బాలికల భవిష్యత్తుకు బలమైన రక్షణ కవచం నిర్మించేందుకు వ్యాధి నిరోధక టీకాకరణను యుద్ధప్రాతిపదికన పరుగులు తీస్తోంది. ఏ ఒక్క అర్హ బాలికకూ ఈ టీకా తప్పకూడదనే దృఢ సంకల్పంతో రాష్ట్ర బృందం సైతం నేరుగా మైదానంలోకి దిగింది. ఽగురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సంధ్య కిరణ్మై పర్యవేక్షణలో రాష్ట్ర టీకాల తనిఖీ బృందం సభ్యులు డేవిడ్ దమార, డాక్టర్ పృథ్వీరాజ్ క్షేత్రస్థాయిలో రౌండ్ వేశారు. గద్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధరూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో టీకాల పంపిణీ తీరును జల్లెడ పట్టారు. నిల్వ కేంద్రాల భద్రత, శీతలీకరణ వ్యవస్థల పనితీరు, లబ్ధిదారుల నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులపై తీవ్ర ఒత్తిడి పెంచారు.

**లక్ష్యం వంద శాతం.. వదిలేదే లేదు!**

ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మహమ్మద్ అస్గర్ అలీ స్పష్టం చేస్తూ.. జిల్లా వ్యాప్తంగా 14 సంవత్సరాల వయస్సు గల అర్హులైన బాలికలు మొత్తం 7,676 మంది ఉన్నారని, వారిలో ఇప్పటికే 4,197 మందికి టీకాలు పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన ప్రతి ఒక్కరికీ గడువు ముగిసేలోపే వేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యాశాఖ, వైద్యారోగ్య శాఖల ఉమ్మడి దండయాత్రతో ఏ ఒక్క బాలికా ఈ ఆరోగ్య రక్షణ నుంచి బయటపడకుండా అణువణువూ శోధిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో వైద్య, విద్యా శాఖల ఉన్నతాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సైతం పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు పట్టుదలతో పని చేస్తున్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు సమగ్ర చర్యలు: కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపు



మహబూబ్ నగర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి. జానకితో కలిసి పాలమూరు యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రతినిధులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన నార్కోటిక్స్ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని, దీనికోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, హాస్టళ్లలో డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. తరగతి గదులు, హాస్టల్ ప్రవేశ ద్వారాలు, సమావేశ ప్రాంగణాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాకులు, తల్లిదండ్రులు వచ్చే ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. పోస్టర్ నమూనాను మూడు రోజుల్లో అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగ లక్షణాలను గుర్తించేలా అధ్యాపకులు, వార్డెన్లు, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే హాస్టళ్లలో బ్యాగుల తనిఖీలు, రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. మద్యం వినియోగం డ్రగ్స్‌కు దారితీసే అవకాశం ఉందని, దానిపై కూడా నియంత్రణ అవసరమని తెలిపారు.
జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందితే సంబంధిత వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే యువతను మళ్లీ సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చన్నారు. డ్రగ్ ఫ్రీ మహబూబ్‌నగర్ సాధనకు ప్రజల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి. ఇందిర మాట్లాడుతూ, నాల్సా ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగం గుర్తించిన విద్యార్థులపై శిక్షాత్మక చర్యలతో పాటు కౌన్సెలింగ్, కుటుంబ అవగాహన, పునరావాస చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రతినిధులు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ చేసి..

## డబ్బులు వసూళ్లకు పాల్పడ్డ ముగ్గురు విలేకరులపై కేసు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 30,(విజన్ ఆంధ్ర ): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంజనీపుత్ర సంస్థపై అసత్య కథనాలు ప్రచురిస్తామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన ఇద్దరు విలేకరులు, వారి అనుచరులపై మంచిర్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఽబాధితుడు అంజనీపుత్ర (రియల్ ఎస్టేట్) యజమాని గుర్రల శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం… గత కొన్ని రోజులుగా అంజనీపుత్ర సంస్థపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఓ పత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న అనీష్, గొర్లపల్లి సురేష్ తో కలిసి సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేశారు.కాగా నెల క్రితం ఒక వార్త రాసిన అనంతరం అనీష్ నేరుగా తమ ఆఫీసుకు వచ్చి, సంస్థపై తప్పుడు వార్త రాయకుండా ఉండాలంటే నాకు సురేష్ కి మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు . "మేము ఎలాంటి తప్పు చేయలేదు, డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని పేర్కొనగా మీరు డబ్బులు ఇవ్వకుంటే రోజూ ఇలాగే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఇబ్బంది పెడతాం" అని బెదిరించారన్నారు. ఇబ్బందులు తాళలేక జూన్ 29 న వంద ఫీట్ల రోడ్డులోని మా కార్యాలయంలో అనీష్‌కు రూ. 50 వేలు నగదు ఇచ్చానని, మిగిలిన డబ్బులు తర్వాత ఇస్తామని చెప్పానని తెలిపారు. ఆ తర్వాత మిగిలిన డబ్బుల కోసం సురేష్ రోజూ వాట్సాప్‌లో మెసేజ్‌లు చేస్తూ తీవ్రంగా వేదిస్తున్నాడని, డబ్బులు ఇవ్వకపోవడంతో సోషల్ మీడియాలో సంస్థపై పోస్టులు పెడుతూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా,మరో దినపత్రికకు చెందిన ఎడిటర్ రవికుమార్ యాదవ్ కూడా వీరితో జతకట్టాడని, అతను కూడా సంస్థపై తప్పుడు కథనాలు ప్రచురిస్తూ బెదిరిస్తున్నాడన్నారు. ఇందుకు సంబంధించి నిందితులు పంపిన వాట్సాప్ మెసేజ్‌లు, బెదిరింపు కాల్స్ సంభాషణలు, పెన్ డ్రైవ్‌లో రికార్డు చేసిన వీడియోలు, సోషల్ మీడియా పోస్టుల స్క్రీన్ షాట్ ఆధారాలను పోలీసులకు సమర్పించానని, తమను బెదిరించి డబ్బులు వసూలు చేసిన రిపోర్టర్ అనీష్, గొర్లపల్లి సురేష్, రవికుమార్ యాదవ్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు గుర్రాల శ్రీధర్ కోరారు. గుర్రాల శ్రీధర్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థపై ఆసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా గుర్రాల శ్రీధర్ తెలిపారు. గతంలో మా సంస్థ నుంచి డబ్బులు తీసుకున్న కొందరు ప్రైవేట్ వ్యక్తులు సైతం కావాలని సంస్థను ఇబ్బంది పెట్టేందుకు తప్పుడు వార్తలు రాయిస్తూ, ఆర్టీఐ ఆక్ట్ పేరుతో ఫిర్యాదులు పెడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులు, బ్లాక్ మెయిల్స్‌ను ఇకపై ఉపేక్షించేది లేదని, కావాలని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తలు పాటించాలి

**నీటి లభ్యత తక్కువగా ఉండే చోట**
**ఆరుతడి పంటలు సాగు చేయాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

గద్వాల జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రస్తుతం ఉపరితల వాతావరణ మార్పుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, నీటి లభ్యత తక్కువగా ఉండే చోట ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. బోర్లు, బావులు, ఇతర వనరుల ద్వారా పంట కాలమంతా భరోసా కలిగిన నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేపట్టాలని తెలిపారు. తగినంత నీటి వనరులు లేని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చన్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంట కుంటలను నిర్మించుకోవాలని, ఫలితంగా వర్షాలు మందగించినప్పుడు నీటి కుంటల్లో నిలువ చేసుకున్న నీళ్లను పంటలకు పారించుకోవచ్చన్నారు. జిల్లాలో కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.
వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను అనుసరించి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నలుగురు ముఖ్యమంత్రుల సహకారంతో సంగారెడ్డి రాజీవ్ పార్క్ అభివృద్ధి



సంగారెడ్డి బ్యూరో, జులై 30(విజన్ ఆంధ్ర):సంగారెడ్డి రాజీవ్ పార్క్ ఏర్పాటు, అభివృద్ధి లో నలుగురు ముఖ్యమంత్రుల సహకారం ఉందని జగ్గారెడ్డి అన్నారు. గురువారం ఆయన రాజీవ్ పార్క్ ను సందర్శించి , పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్ మొత్తం కలియ తిరుగుతూ జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను స్వయంగా పరిశీలించారు. ఫౌంటెన్ పునరుద్దన పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ పార్క్ కు అనుమతులు మంజూరు చేశారన్నారు. అనంతరం సీఎం రోశయ్య శంకుస్థాపన చేయగా, సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలం లో రాజీవ్ పార్క్ పూర్తిగా చెడిపోయి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంద ని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీ కే శ్రీదేవి సహకారం తో మరో రూ. 3 కోట్ల నిధుల తో రాజీవ్ పార్క్ ను మొదటి దశగా అభివృద్ధి చేశామని, మరో రూ. 6 కోట్ల రూపాయల నిధుల తో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాజీవ్ పార్క్ ను తిరిగి ప్రారంభిస్తమని వివరించారు. ఈ కార్యక్రమంలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిశన్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, శ్రీహరి, కౌన్సిలర్ లు మహేష్, నవాజ్ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మహబూబ్ నగర్, జూలై 30( విజన్ ఆంధ్ర): జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. వర్షాలు, వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 08542-241165 ను సంప్రదించి సహాయం పొందవచ్చని ఆమె వెల్లడించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మూడు షిఫ్టులలో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, ప్రజల నుంచి వచ్చే కాల్స్‌ను స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వర్షాలు, వరదల వల్ల ఎవరైనా ఇబ్బందులు పడుతున్నట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఉమ్మడి వరంగల్ అభివృద్ధి సంక్షేమ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే రేవూరి



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర);పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై హన్మకొండ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ శాఖల పనితీరును శాఖల వారీగా సమీక్షించారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, సాగునీటి శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, రోడ్లు ▪ భవనాలు, వైద్య ఆరోగ్య, విద్య, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, డెయిరీ అభివృద్ధి, హౌసింగ్ తదితర శాఖల పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు.దేవాదుల ప్రాజెక్టు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలల అభివృద్ధి, సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సకాలంలో ఫలాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల నియోజక వర్గం లోని ఖిలా వరంగల్, సంగెం,గీసుకొండ మండలం ప్రజలకు అర్హత మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్ గార్లతో పాటు వరంగల్ , హనుమకొండ జిల్లాల వివిధ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

## రిజర్వాయ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); రైతులకు అన్ని విధాలుగా అందుకుంటూ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ వద్ద పూజలు నిర్వహించి రిజర్వాయర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు.కాలువకు నీరు వస్తే రైతులకు వ్యవసాయానికి దోహదపడుతుందన్నారు.పర్వతగిరి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎల్ నీనో ప్రభావం ఉన్నప్పటికీ రైతుల బాధలు అర్థం చేసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేస్తున్నామన్నారు.స్థానికంగా కొంత మంది ప్రతిపక్ష నాయకులు రైతులకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతులకు



సహాయం చేయలేని దద్దమ్మలు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరైన రీతిలో బుద్ధి చెప్తామన్నారు.రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్ని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నాయకులతో,అధికారులతో కలిసి సందర్శించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సావిత్రి,సర్పంచ్ శంకర్,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు రాంచందర్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,సీనియర్ నాయకులు సంపత్,ఇరిగేషన్ అధికారులు,సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే సూచన..**



నిజామాబాద్ జులై30:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్ర పరచాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారులతో పాటు సంబంధిత విభాగాధిపతులు సిబ్బందితో సమాచారం తెలుసుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. నాలాలు సరిగా లేనిచోట ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అధిక వర్షపాతం నమోదైనప్పుడు నాలాలు వెంటనే శుభ్రం చేయాలన్నారు. నీరు నిండిన చోట తోడేందుకు భారీ మోటార్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైతే ప్రత్యేక బృందాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**-జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**-కంట్రోల్ రూమ్ నెంబర్ 08455-276155**



సంగారెడ్డి బ్యూరో , జూలై :30( విజన్ ఆంధ్ర ) : భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల పాటు పనిచేసే ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజల నుండి అందే అత్యవసర ఫిర్యాదులు, సమాచారం, నష్టం వివరాలను వెంటనే స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు చేరవేసి తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజలు భారీ వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు, వరదలు, రహదారి అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, విద్యుత్ సమస్యలు లేదా ఇతర ప్రమాదాలకు సంబంధించిన సమాచారాన్ని 08455-276155 నంబర్‌కు వెంటనే తెలియజేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించదానికి సిబ్బందిని మూడు షిఫ్టుల్లో నియమించామని, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత తహసీల్దార్‌కు వెంటనే పంపించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అవసరం లేనప్పుడు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, చెరువులు, వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లరాదని, అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

## 'స్క్రిప్ట్' బీజేపీబీఆర్ఎస్‌ది.. 'పాట' కాంగ్రెస్‌ది!

**- అధికారంలో ఉంటూనే ధర్నాలంటారా ?**

**- రాజకీయ అవకాశవాదానికి ఇదో పరాకాష్ట!**

**- గద్వాల ప్రజలను ఇంకెంతకాలం మభ్యపెడతారు.?**

**- డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్**



గద్వాల జూలై 30 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయాల్లో శత్రుత్వమంతా 'స్క్రిప్ట్' ప్రకారమే జరుగుతోందని, లోపల కుమ్మక్కై బయటకు నాటకాలాడుతున్న నేతల నైజాన్ని గద్వాల ప్రజలు గమనిస్తున్నారని జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక రాజకీయ పరిణామాలపై ఆయన శుక్రవారం రోజు ఘాటుగా స్పందించారు. ముందస్తు కుట్రలతోనే డిపాజిట్లకు గండి: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున బీసీ అభ్యర్థిని నిలబెట్టి, చివరి నిమిషంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా పావులు కదిపి ఆ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయేలా చేసిన మాయాజాలం ప్రజలకు గుర్తులేదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉంటూ ధర్నా ఏంటి, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ, సీఎం, మంత్రులతో సత్సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూనే... అదే ప్రభుత్వంపై నిరసనలు తెలుపుతామనడం ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. తీర్పు చెప్పేది ప్రజలే: కేంద్రం-రాష్ట్రం నెపాలతో అభివృద్ధిని గాలికి వదిలేసిన నాయకులకు రాబోయే రోజుల్లో గద్వాల ప్రజలు తమ తీర్పుతో శాశ్వత బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ప్రీమియం ల్యాప్‌టాప్‌లను విస్తరించిన డెల్



హైదరాబాద్, జూలై 30 (విజన్ ఆంధ్ర) : డెల్ టెక్నాలజీస్ భారత దేశంలో ఎక్స్.పీ.ఎస్ 13, డెల్ 14ఎస్, డెల్ 16ఎస్, ఏలియన్‌వేర్ 15 ల్యాప్‌టాప్‌లను విడుదల చేసినట్లు డెల్ టెక్నాలజీస్ గ్లోబల్ కన్స్యూమర్ అండ్ ఈ-కామర్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ జనరల్ మేనేజర్ క్రిస్ కోగర్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసియా పసిఫిక్, జపాన్ కన్స్యూమర్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ అండ్ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్ రిషి, ఇండియా కన్స్యూమర్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ అండ్ జనరల్ మేనేజర్ అనురాగ్ అరోరా లతో కలసి ఆయన మాట్లాడుతూ భారత దేశం కీలక మార్కెట్ అని, భారతీయ వినియోగదారులకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ అందిస్తామని తెలిపారు. డెల్ స్టోర్.కామ్, డెల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, 400 నగరాల రిటైల్ నెట్‌వర్క్ ద్వారా ఉత్పత్తులను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు



సూర్యాపేట జూలై 30:(విజన్ ఆంధ్ర) : టీఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వజ్ర ఇండస్ట్రీస్ యజమాని వట్టే జానయ్య యాదవ్ ను రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెడుతున్నారనిటీఆర్పీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ ఆరోపించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వజ్ర ఇండస్ట్రీస్ కేసులో కోర్టు బెయిల్ మంజూరు చేసిన వెంటనే మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వెనుక రాజకీయ ఎజెండా ఉందన్నారు. సంబంధం లేని వ్యక్తులను కూడా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. జేబీ మిల్లుకు సంబంధించిన అంశంలో కూడా వాస్తవాలను పక్కనబెట్టి అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, బీసీ నాయకుడిగా ఎదుగుతున్న ఒట్టే జానయ్యను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ ధాన్యం కుంభకోణాలపై దృష్టి పెట్టకుండా చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదన్నారు. పెద్ద ఎత్తున జరిగిన అవినీతి, కుంభకోణాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బీసీలు వ్యాపారాలు చేయకూడదా, రాజకీయాల్లో ఎదగకూడదా అని ప్రశ్నించిన ఆమె, రాజ్యాంగం ప్రతి పౌరుడికి రాజకీయంగా ఎదిగే హక్కు కల్పించిందన్నారు. అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి బీసీలను అణచివేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు. బీసీలపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా వెనక్కి తగ్గేది లేదని, తెలంగాణలోని బీసీ సమాజం తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఒట్టే జానయ్యకు టీఆర్పీ పార్టీ, బీసీ సంఘాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, పెన్పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, ఆత్మకూర్ ఎస్ అధ్యక్షుడు బోల్లె సైదులు, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమగాని లింగస్వామి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లా... విషవలయాలా..?

**- వేధిస్తున్న రోగాలు.. వేదనలో విద్యార్థులు.!**

**మురికి కూపాలుగా వసతి గృహాలు.. పట్టించుకోని పాలకులు**

**పీవైఎల్ ఆగ్రహం.. జిల్లా సంక్షేమ అధికారికి వినతి**




గద్వాల జూలై 30 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : సంక్షేమ పథకాలంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థుల బతుకులు అగాధంలోకి నెట్టబడుతు న్నాయని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్) జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని పట్టిక కులాలు, వెనుకబడిన తరగతుల వసతి గృహాలు కనీస వసతులు లేక నరకానికి ప్రతిరూపాలుగా మారాయని ధ్వజమెత్తారు. హాస్టళ్లలో నానాటికీ దిగజారుతున్న పరిస్థితులపై గురువారం జిల్లా సంక్షేమ అధికారులకు వినతిపత్రం అందజేసి, నిలదీశారు. తాగునీరు కాదది.. విషతుల్యం! ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ.. వసతి గృహాల్లో శుద్ధి చేసిన తాగునీటి యంత్రాలు పనిచేయక పోవడంతో విద్యార్థులు కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడుపునొప్పి, వాంతులు, విషజ్వరాలతో విద్యార్థులు హాస్పిటళ్ల పాలవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. వేడి నీటి సౌకర్యం లేకపోవడంతో చలి, వర్షాకాలంలో గజగజ వణుకుతూ చల్లని నీటితోనే స్నానాలు చేయాల్సి వస్తోందని, ఫలితంగా అనేక రకాల ఊపిరితిత్తుల, చర్మ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరకొర వసతులు.. నాసిరకం కూడు! స్నానపు గదులు, మరుగుదొడ్లు తీవ్ర అపరిశుభ్రతకు నిలయాలుగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయని ఆరోపించారు. కరెంట్ కోతలు, తిరగని ఫ్యాన్లు, వెలగని లైట్లు, సరిపడా మంచాలు, పరుపులు లేక విద్యార్థులు నేలపైనే నిద్రిస్తూ రాత్రంతా జాగారాలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత మృగ్యమైందని, పురుగుల కూడు పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నిలదీశారు. అధికారులారా... నిద్రమత్తు వీడండి! అధికారులు తమ శీతల గదులను వదిలి క్షేత్రస్థాయిలో వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే శుద్ధి చేసిన తాగునీటి వ్యవస్థలను, వేడినీటి యంత్రాలను పునరుద్ధరించాలని, మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పించాలని హెచ్చరించారు. "పేద విద్యార్థుల చదువు, ప్రాణాలతో ప్రభుత్వం చదరంగం ఆడొద్దు. ఈ దయనీయ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపకపోతే జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను తీవ్రతరం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సలబత్‌పూర్ చెక్‌పోస్ట్ ఘటనపై ప్రాథమిక విచారణకు ఆదేశాలు

**- కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి సస్పెండ్ కు ఉన్నతాధికారులకు నివేదిక**

**- కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి**



కామారెడ్డి బ్యూరో జులై 30(విజన్ఆంధ్ర) : సలబత్‌పూర్ చెక్‌పోస్ట్ ఘటనపై ప్రాథమిక విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి గత రెండు దశాబ్దాలుగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి తెలిపారు. చెక్‌పోస్ట్‌లో ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్నారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాజస్థాన్ నుంచి వచ్చిన ఒక ట్రక్కులో ప్రయాణిస్తున్న యూట్యూబర్ చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన సందర్భంగా వివాదం చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వెంటనే ప్రాథమిక విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ఘటనకు సంబంధించి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశంపై శాఖాపరమైన పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, విచారణ నివేదికను కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (నోడల్ అధికారి)కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.సదరు కానిస్టేబుల్‌పై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని సిఫారసు చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు ముకుంద రెడ్డి తెలిపారు.ఈ ఘటనపై శాఖ ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించదని, విధి నిర్వహణలో నిబంధనలు, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బాధ్యులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలి




కామారెడ్డి బ్యూరో జులై 31(విజన్ఆంధ్ర) : మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న అన్నారు. మిషన్ శక్తి పథకం కింద ఆర్‌కే డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సంయుక్తంగా మిషన్ శక్తి పథకంలో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని అన్నారు. అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, దానికి దారితీసే ప్రధాన కారణాలు ఏమిటి, యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం, సెల్‌ఫోన్ వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ తరఫున పాల్గొన్న న్యాయవాది కె. సిద్ధిరాములు విద్యార్థులకు న్యాయపరమైన హక్కులు, మౌలిక హక్కులు, మహిళలు మరియు పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాజాత బృందం పాటలు, ప్రదర్శనల ద్వారా మానవ అక్రమ రవాణా నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత వంటి అంశాలపై విద్యార్థులను చైతన్యపరిచింది. ఈ కార్యక్రమంలో ఆర్‌కే డిగ్రీ కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, అమృత దత్తహరి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం..



సూర్యాపేట జూలై 30:(విజన్ ఆంధ్ర) : ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. వర్షాకాలంలో మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారంగా సీసీ డ్రైన్ నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ప్రజల సహకారంతో సూర్యాపేటను మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, స్థానిక కౌన్సిలర్ పాలగాని మాధవి కృష్ణ, కాంగ్రెస్, డి ఈ ప్రణయ్ రెడ్డి, నాయకులు పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, యాట ఉపేందర్ కోడి కృష్ణ, వరుణ్, శ్రీను, వార్డు జవాన్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాలు'.. రైతు బతుకులో మంటలు.!

**- మోసపోయిన రైతు ఆగ్రహజ్వాల..**

**విత్తన దుకాణం ఎదుట నిరసన రణభేరి!**

**- అధికారుల నిర్లక్ష్యం.. అక్రమార్కుల దందాకు ఇంకెన్ని బలులు..?**




అయిజ జూలై 30 ( విజన్ ఆంధ్ర) : నాసిరకం విత్తనాల రాక్షస క్రీడకు మరో రైతు బలిపీఠమెక్కాడు! వ్యాపారి చెప్పిన అబద్ధాలను నమ్మి విత్తనాలు కొని, ఉన్నదంతా ఊడ్చి సాగు చేస్తే చివరికి మిగిలింది శూన్యమే! చేతికొచ్చిన పంటను దున్నేసి, ఆవేదనతో విత్తన విక్రేత దుకాణం ముందు రైతు తిరగబడిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో సంచలనం సృష్టించింది. పర్థపురానికి చెందిన తిమ్మప్ప గౌడ్ రెండెకరాల్లో బుడ్డల గుండ్లు సాగు చేసేందుకు అయిజలో రెండు క్వింటాళ్లు కొనుగోలు చేశాడు. కంటికి రెప్పలా కాపాడుకున్నా దిగుబడి రాకపోవడంతో నిలువునా మునిగి పోయాడు. వేరే మార్గం లేక పొలంలోని పంటను ట్రాక్టర్‌తో తొలగించిన రైతు, నేరుగా సదరు విత్తన దుకాణం ముందే నిరసన రణభేరి మోగించాడు. "నా పొలం బూడిదైంది.. నా నష్టానికి బాధ్యులెవరు?" అంటూ వ్యాపారిని నిలదీశాడు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులపై వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్థానికులు హెచ్చరించారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు జరిగిన శిక్షణ గురువారం తో ముగిసినట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. ముగింపు కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు సులభతరమైన రీతిలో బోధించాలని అన్నారు. తరగతిగది బోధనను సులభతరం చేయుటకు మరియు బోధనలో నూతన ఒరవడిని నేర్చుకొనుటకు ఇలాంటి శిక్షణ తరగతులు అవసరమని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ లు గా ఉపాధ్యాయులు కిషోర్ , ప్రసాద్, శ్రీధర్ వ్యవహరించారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా వృద్ధుల కోసం 'ప్రణామ్' ప్రారంభం



హైదరాబాద్, జూలై 30 (విజన్ ఆంధ్ర): వృద్ధులకు వ్యక్తిగత ఆరోగ్య సేవలు అందించేందుకు అస్టర్, కేర్ హాస్పిటల్స్ సంయుక్తం గా 'ప్రణామ్' కార్యక్రమాన్ని ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్ర మాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల, ఐఏఎస్ ప్రారంభించగా, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహరాజు దిచ్‌పల్లి పాల్గొన్నారు. కార్యక్రమంలో అస్టర్ డీఎం క్వాలిటీ కేర్(ఇండియా-2) సీఈఓ డా.పవన్ కుమార్, శలభ్ డాంగ్, వైభవ్ జోషి, డా.అమిత్ సింగ్, నీలేశ్ గుప్తా, డా.విన్సీ అశోక్ త్రిభువన్ పాల్గొన్నారు. తెలంగాణలోని అన్ని అస్టర్, కేర్ హాస్పిటల్స్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వృద్ధులకు ప్రాధాన్య వైద్య సేవలు, హెల్ప్‌లైన్, ఫాలోఅప్, హెల్త్ చెకప్‌లు, చైర్ యోగా, వాకింగ్ గ్రూపులు తదితర సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సిద్దిపేటలో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం..

## ఐదు డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలి రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రన్న



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి జులై 30 : తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సిద్ధిపేటలో జిల్లాలో ఘనంగానిర్వహించబడింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, మండల కోశాధికారులు, గ్రామ కమిటీల ముఖ్య నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ముందు ఉంచిన 8 ప్రధాన డిమాండ్లలో ఇప్పటికే 3 డిమాండ్లు అమలయ్యాయని, మిగిలిన 5 కీలక డిమాండ్ల సాధన కోసం కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని భవన నిర్మాణ రంగ కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం ప్రధాన డిమాండ్లు : 58 సంవత్సరాలు దాటిన కార్మికుల లేబర్ కార్డులను రద్దు చేయకుండా శాశ్వతంగా కొనసాగించాలి. 55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రతి నెల రూ.5,000 పెన్షన్ అందించాలి. ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక ఈఎస్ఐఆసుపత్రిని ఏర్పాటు చేసి, ప్రతి కార్మిక కుటుంబానికి సాయంత్రం చెయ్ ఈఎస్ఐ కార్డు అందించాలి. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు వెంటనే చైర్మన్‌ను నియమించాలి. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రన్నను సంక్షేమ బోర్డు చైర్మన్‌గా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుడు మరణించిన తర్వాత మాత్రమే కాకుండా, జీవించి ఉన్నప్పుడే పెన్షన్, వైద్య సదుపాయాలు, సామాజిక భద్రత వంటి సంక్షేమ ఫలాలు అందించాలి. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన ఉన్నత విద్యకు ప్రత్యేక సహకారం అందించాలి. ఈ సందర్భంగా దరిపెల్లి చంద్రన్న మాట్లాడుతూ, "మేస్త్రీ కొడుకు మేస్త్రీగానే మిగిలిపోకూడదు. కార్మికుల పిల్లలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు, ఐూూ అధికారులు అయ్యేలా ప్రభుత్వం మెరుగైన విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు కల్పించాలి" అని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను మరింత బలోపేతం చేసి, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక తీర్మానాలు ఆమోదించి, రాబోయే ఉద్యమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

# మల్లాపూర్ అక్రమ వెంచర్‌కు ఎవరి అండ..?

- నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్లాట్ల విక్రయాలు..!




సంగారెడ్డి బ్యూరో , జూలై: 30(విజన్ ఆంధ్ర ) : సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని మల్లాపూర్ గ్రామ పరిధిలో వెలసిన ఓ అక్రమ వెంచర్ చుట్టూ తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. డీటీసీపీ , వంటి తప్పనిసరి అనుమతులు లేకుండానే ప్లాట్లను విక్రయిస్తూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంచర్‌కు సంబంధించిన ప్రచారంలో అన్ని సౌకర్యాలు, భవిష్యత్‌లో భారీ అభివృద్ధి, పెట్టుబడులకు బంగారు అవకాశం అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, వాస్తవానికి చట్టబద్ధమైన అనుమతులు లేకపోవడం కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. లక్షల రూపాయలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత సమస్యలు ఎదురైతే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, గత కొంతకాలంగా ఈ వెంచర్‌లో యథేచ్ఛగా ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు మౌనం పాటించడం వెనుక ఏదైనా ఒత్తిడి ఉందా? లేక అక్రమాలకు అండదండలు లభిస్తున్నాయా? అనే చర్చ సాగుతోంది. రెవెన్యూ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ లేఅవుట్ల పేరుతో ప్రజల కష్టార్జిత సొమ్ము దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మల్లారెడ్డి స్పందించారు. మల్లాపూర్ వెంచర్‌పై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంచర్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, గ్రామ పంచాయతీ అనుమతులు తదితర అంశాలను పరిశీలించి నివేదిక సిద్ధం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తే అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డీపీవో మల్లారెడ్డి స్పష్టం చేశారు. స్థానికులు కూడా ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి

- వేములవాడ భీమేశ్వరాలయంలో మంత్రుల వరుణయాగం..
  లోకకళ్యాణం కోసం ప్రత్యేక పూజలు
- రైతులకు సాగునీరు.. ప్రజలకు తాగునీరు..
  తెలంగాణ సస్యశ్యామలం కావాలని ఆకాంక్ష



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జులై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సస్యశ్యామలంగా మారాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించాలని కోరుతూ వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వరుణయాగంలో మంత్రులు పాల్గొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడకు చేరుకున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించారు.

మూడు రోజుల పాటు వరుణయాగం

సకాల వర్షప్రాప్తి కోసం జూలై 30 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు భీమేశ్వర స్వామి ఆలయంలో ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు యాగశాలలో వరుణయాగాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర సదన్ ఈశాన్య మూలలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. భీమేశ్వర సదన్‌లోని వసతి గృహాలను కూడా మంత్రులు సందర్శించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రులను శాలువాలతో సత్కరించి ఘనంగా ఆహ్వానించారు.

లోకకళ్యాణాన్ని ఆకాంక్షించే వైదిక సంప్రదాయం

వరుణయాగం కేవలం ఆధ్యాత్మిక క్రతువు మాత్రమే కాదని, లోకకళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే మహోన్నత వైదిక సంప్రదాయమని మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, జలాశయాలు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు బాగా పండితే రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని, రాష్ట్ర వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తీరడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా ఏర్పడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ వరుణయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్నవారు: దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ కే.ఎస్.బీ. కుమారి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడకు అభివృద్ధి వరం.. బస్‌స్టేషన్‌కు మహర్దశ...

- రూ.1.62 కోట్లతో తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణకు శంకుస్థాపన
- రాజన్నకు రూ.249.40 కోట్ల అభివృద్ధి
- 45 శాతం పనులు పూర్తి.. 1012 నెలల్లో పూర్తి చేసే దిశగా పనులు
- భీమేశ్వరుడి సన్నిధిలో వరుణయాగం
- సకాల వర్షాలు.. రైతు సుభిక్షం.. తెలంగాణ సస్యశ్యామలం కావాలని ప్రార్థనలు








వేములవాడ రాజన్న సిరిసిల్ల,జులై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో గురువారం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిప్పాపూర్ బస్‌స్టేషన్‌కు మహర్దశ

వేములవాడ తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు రూ.1.62 కోట్లతో మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం వేములవాడకోరుట్ల మీదుగా బాసరకు నడిచే నూతన ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసి హామీని నిలబెట్టుకుందని తెలిపారు. ఉచిత ప్రయాణంతో ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, అందుకు అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుతో పాటు సిబ్బంది నియామకాలు చేపట్టామని చెప్పారు. 1984లో నిర్మించిన తిప్పాపూర్ బస్‌స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడకు ప్రతిరోజూ సుమారు 250 బస్సులు, 560 ట్రిప్పులు నడుస్తున్నాయని తెలిపారు. వేములవాడ నుంచి కోరుట్ల మీదుగా బాసరకు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభించామని, గతంలో ముంబైకి కూడా బస్సు సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకొచ్చామని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ఆర్టీసీ దేశానికే ఆదర్శం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయ ప్రాంతాల్లో భక్తులు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

రూ.240 కోట్లతో ఆలయ అభివృద్ధి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆలయ అభివృద్ధితో పాటు బస్‌స్టేషన్ ఆధునీకరణ కూడా చేపట్టడం సంతోషకరమన్నారు.

ప్రజల ఆకాంక్ష మేరకే బస్‌స్టేషన్ అభివృద్ధి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణకు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వేములవాడ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆధునీకరించిన బస్‌స్టేషన్ లక్షలాది మంది భక్తులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గతంలో బస్‌స్టేషన్‌ను తొలగించే ప్రయత్నాలు జరిగినప్పటికీ ప్రజల ఆకాంక్ష మేరకు దానిని కొనసాగిస్తూ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గతంలో పలుమార్లు కూలిపోయిన సమీప వంతెనను భూ నిర్వాసితులకు న్యాయం చేస్తూ పూర్తి చేశామని పేర్కొన్నారు.

రాజన్న ఆలయ విస్తరణకు భారీ ప్రణాళిక

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతోందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి 202324లో రూ.50 కోట్లు, 202425లో రూ.100 కోట్లు, అనంతరం మరో రూ.99.40 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. మొత్తం రూ.249.40 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు సుమారు 45 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మరో 10 నుంచి 12 నెలల్లో పనులను పూర్తి చేసి భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతామని వెల్లడించారు. భక్తుల కోసం రూ.35 కోట్లతో అన్నదాన సత్రం, రూ.47 కోట్లతో 80 అడుగుల రహదారి విస్తరణ, రూ.10 కోట్లతో బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

భీమేశ్వర ఆలయంలో వరుణయాగానికి శ్రీకారం

జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడకు చేరుకున్న మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు నిర్వహించే సత్వర సద్యఃసువృష్టి వరుణయాగాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, స్వామివారికి సంతత ధారాభిషేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. వరుణయాగం కేవలం ఆధ్యాత్మిక క్రతువు మాత్రమే కాదని, లోకకళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే మహోన్నత వైదిక సంప్రదాయమని మంత్రులు పేర్కొన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.

గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభం

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.12 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. భారీ శివుడి విగ్రహం, నటరాజ స్వామి విగ్రహం, సప్తమాతృకల విగ్రహాలు, ఉద్యానవనం, పచ్చదనంతో అభివృద్ధి చేసిన పార్కును మంత్రులు పరిశీలించారు. గుడి చెరువు బండ్ పార్క్ వేములవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోలీసు విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలంటే క్రీడలు, వ్యాయామం తప్పనిసరి

- 10వ బెటాలియన్ వార్షిక క్రీడలు
  2026 ముగింపు వేడుకల్లో పాల్గొన్న
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



ఎర్రవల్లి జూలై 30 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ స్పెషల్ పోలీస్ 10వ బెటాలియన్‌లో మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా నిర్వహించిన వార్షిక క్రీడలు2026 మంగళవారం ఘనంగా ముగిశాయి. ఇట్టి ముగింపు కార్యక్రమానికి గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, గద్వాల జిల్లా జాయింట్ కలెక్టర్ నర్సింగ్ రావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. 10వ బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన అధికారులు, సిబ్బంది, క్రీడాకారులకు ముఖ్య అతిథులు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడలు మనిషి జీవితంలో విడదీయరాని భాగమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలంటే ప్రతి పోలీసు ఉద్యోగి నిత్యం వ్యాయామం చేస్తూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. గెలుపు, ఓటములు సహజమని, పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు క్రీడా స్ఫూర్తిని చాటడమే నిజమైన విజయమని అన్నారు. ఇలాంటి వార్షిక క్రీడలు పోలీసు సిబ్బందిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర ఐక్యత, స్నేహభావం, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తాయని ఎస్పీ తెలిపారు. జాయింట్ కలెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేయడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమష్టి కృషి వంటి లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బెటాలియన్ సిబ్బంది ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని, ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు వారి కుటుంబాల్లో కూడా ఆనందం, ఆత్మీయతను పెంపొందిస్తాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగుతూ విధుల్లో మరింత అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది, క్రీడాకారులకు, అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళలు, కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీలకు విశేష స్పందన లభించిందని, ఇలాంటి కార్యక్రమాలు కుటుంబాల మధ్య అనుబంధాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన వార్షిక క్రీడలు2026 బెటాలియన్‌లో క్రీడా స్ఫూర్తి, శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు పార్థసారథి రెడ్డి, అలంపూర్ సిఐ ప్రదీప్ కుమార్, పాణి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు, నరసింహారాజు, ఆర్.పీ. సింగ్, శ్రీనివాస్, తిరుపతి, రాజేశం, బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రకాళి బండ్ పై పెండింగ్ పనులను పూర్తి చేయాలి.

**- బల్దియా కమిషనర్ టి.వెంకన్న**



హన్మకొండబ్యూరోచీఫ్ జూలై 30(విజన్ఆంధ్ర ): భద్రకాళి బండ్ పై పెండింగ్ పనులను పూర్తి చేసేలా చూడాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.గురువారం నగర పరిధి లోని భద్రకాళి, వడ్డేపల్లి బండ్ లను క్షేత్ర స్థాయిలో సందర్శించి పూర్తి చేసిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భం గా భద్రకాళి బండ్ పై పూర్తి చేసిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీ వారు పక్షం రోజులో బండ్ పై మిగిలిపోయిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని అన్నారు.అనంతరం వడ్డేపల్లి బండ్ ను సందర్శించిన కమిషనర్ బండ్ పై కొనసాగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని ఆగస్టు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రకాళి బండ్ పై హార్టికల్చర్ కు సంబంధించి గ్రీనరీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అందుకోసం అంచనాలు తయారు చేయాలని అన్నారు. వడ్డేపల్లి బండ్ పైన గ్రీనరీ ఏర్పాటు కు టెండర్ ప్రక్రియ పూర్తి అయినందున వెంటనే పనులను ప్రారంభించాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. ఈ పర్యటన లో కమిషనర్ వెంట పర్యవేక్షక ఇంజనీర్ రాజ్ కుమార్, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ హరికుమార్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30 ( విజన్ ఆంధ్ర ) : రాబోయే 48 గంటల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, వికారాబాద్ జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపినారు. జిల్లాలో అందరూ పోలీసు అధికారులు, సిబ్బంది 24ఐ7 అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచన. రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, పంచాయతీరాజ్ తదితర శాఖలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆదేశం. అంబులెన్సులు, వైద్యులు, సహాయక బృందాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచన. వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరిక. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వవద్దని సూచన. పాత ఇండ్లలో నివసించే కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, శిథిల భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచన. రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని సూచన. గ్రామ సర్పంచ్‌లు, ఇతర శాఖల అధికారులతో కలిసి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు ఆదేశం. ప్రమాదకర వాగులు, కల్వర్టులు, వరద ముంపు ప్రాంతాల వద్ద రోడ్డు బ్లాక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ గారి సూచన. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లించడం, సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ గారు తెలిపారు. అత్యవసర సహాయం : అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్100 లేదా వికారాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రజనీకర్ రెడ్డి

**- జిల్లా కమిటీని ప్రకటించిన బైరి శంకర్ ముదిరాజ్**



సిద్దిపేట జిల్లా , 30 జూలై 2026 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డిని నియమించగా, ఉపాధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ రెడ్డి, పరకాల తిరుపతిరెడ్డి, తోట సమ్మయ్యలను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా కంకణాల నర్సింహులు, కోదండం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గిరి నారాయణరెడ్డి బాధ్యతలు చేపడతారు. కార్యదర్శులుగా మర్కంటి ఏగొండ, వంటరి బుచ్చిరెడ్డి, సామల సురేష్ రెడ్డిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా మూర్తి శ్రీనివాస్ రెడ్డి, పాతూరి శ్రీనివాసరెడ్డి, ఇర్రి మహిపాల్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, కాయిత రాజు, వంగ కరుణాకర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, చందుపట్ల రవీందర్ రెడ్డి, కిష్టమనేని రమేష్ రెడ్డి, కూరెల్లి భాస్కర్ రెడ్డి, తక్కల్లపల్లి సంపత్ రావులను నియమించినట్లు తెలిపారు. సోషల్ మీడియా కన్వీనర్గా బైతి తిరుపతిని నియమించినట్లు శంకర్ ముదిరాజ్ వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# అధిక వానలతో ప్రజలు జాగ్రత్త వహించాలి

- **అత్యవసరమైతేనే ఇండ్ల నుండి బయటికి రావాలి**
- **కరెంట్ స్తంభాలను ముట్టుకో ద్దు**
- **ద్విచక్ర వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలి**
- **శిథిలావస్థల ఇండ్లలో ప్రజలు ఉండరాదు**
- **ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30 ( విజన్ ఆంధ్ర ) : రానున్న రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. అధిక వర్షాల కారణంగా రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, పంచాయతీరాజ్ తదితర శాఖలు నిరంతరం ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. అంబులెన్సులు, వైద్యులు, సహాయక బృందాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో దాటేందుకు ప్రయత్నించవద్దని ఆయన హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని ఆయన హితవు పలికారు. పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వవద్దని ఆయన స్పష్టం చేశారు. పాత ఇండ్లలో నివసించే కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, శిథిల భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండటం వలన గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచన..

**కాగజ్ నగర్, దహెగం, పెంచికల్పేట్ పరిసర ప్రాంతాల్లో ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్.**

**పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలకు విధుల పట్ల ప్రత్యేక సూచనలు.**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్పి సూచన...**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 30. (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలు, పొంగిపొర్లుతున్న వాగులు, లో లెవెల్ వంతెనల ప్రాంతాలను పరిశీలించి విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాగజ్నగర్, దహెగం, పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరద ప్రాంతాలు వంతెనలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదకరమైన వంతెనలు పొంగిపొర్లుతున్న వాగుల వద్ద క్షేత్రస్థాయిలో పోలీస్ సిబ్బంది ని నియమించినట్లు ఎస్పీ తెలిపారు. భద్రత చర్యలో భాగంగా ప్రమాదకరమైన ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసి, లైఫ్ జాకెట్స్ లైఫ్ బాయ్స్, రోప్స్ అందుబాటులో ఉంచుకోవాలని వారికి తగిన సూచనలు అందించారు. విధులు ఉన్న ప్రతి పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవంతరాలు తలెత్తకుండా ప్రజలకు సూచించాలని పొంగిపొర్లుతున్న వాగుల వద్ద జనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు తెలిపారు. జిల్లాలో ఉన్న వాటర్ ఫాల్స్ కి అనుమతి లేదని ఎవరు కూడా వాటర్ ఫాల్స్ కు వెళ్లే సాహసం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, కాగజ్నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్సైలు రమేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పోలీసు శాఖ సూచనలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ దిగవద్దు.
- చేపల వేట కోసం వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లవద్దు.
- నీటిలో మునిగిపోయిన కల్వర్టులు, వంతెనలు లేదా వాగులను దాటేందుకు ప్రయత్నించవద్దు.
- పశువులను మేతకు తీసుకెళ్లే వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.
- విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.
- వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు నీటి ప్రవాహాలు, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- శిథిలావస్థలో ఉన్న లేదా కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలో నివసించవద్దు.
- అత్యవసరం కాని దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది.
- వాహనాల్లో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు.
- సెల్ఫీలు, రీల్స్ లేదా ఇతర వినోదాల కోసం వరద ప్రాంతాలు, వాగులు, చెరువులు, జలపాతాల వద్దకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దు.

ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసు సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణల రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30,(విజన్ ఆంధ్ర) : విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మక ఆలోచనా విధానం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ - మానక్ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో శాస్త్రీయ ఆలోచనలు, సృజనాత్మకత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు ప్రాధాన్యత ప్రాతిపదికన చేపట్టవలసిన కీలక కార్యక్రమాలపై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు చేశారు. 202627 లో కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిష్టాత్మక ఇన్‌స్పైర్‌మానక్ కార్యక్రమంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలను నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ఒక్కో పాఠశాల నుంచి కనీసం 5 ఉత్తమ ఆవిష్కరణలను నామినేట్ చేయాలని, ఆగస్టు 20, 2026 నాటికి జిల్లాలోని 100 శాతం పాఠశాలల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్2026 లో భాగంగా ఈ సంవత్సరం "సుస్థిరత కోసం సైన్స్ ఆవిష్కరణలు" అనే ఇతివృత్తంతో 10 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు పాల్గొనేలా చూడాలని సూచించారు. స్థానిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను చూపించే ప్రాజెక్టులను విద్యార్థులతో రూపొందించాలని, ప్రతి పాఠశాల నుంచి కనీసం 1, గరిష్టంగా 5 నాణ్యమైన ప్రాజెక్టులను నమోదు చేయాలని తెలిపారు. "ఏక్ పేడ్ మా కే నామ్2026" లో భాగంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి తన తల్లి పేరిట ఒక మొక్కను నాటాలని, ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని "గ్రీన్ టీచర్"గా నియమించి, మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, మొక్కల సంరక్షణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యత అప్పగించాలని తెలిపారు. ఈకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆన్‌లైన్ పోటీలలో జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థి 100 శాతం పాల్గొని ఆన్‌లైన్ సర్టిఫికెట్లు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతి ఉపాధ్యాయులు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు ఈ 4 కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలుగా భావించి సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జిల్లాను శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

**- మోడల్ సోలార్ విలేజ్లో లబ్ధిదారుల ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ/ఆత్మకూరు బ్యూరోచీఫ్30జూలై (విజన్ఆంధ్ర ): హనుమకొండ జిల్లా ఆత్మకూర్ గ్రామంలో అమలవుతున్న మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద మిగిలిన లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఆత్మకూర్ గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ పథకం అమలును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గొల్లపల్లి గణపతి నివాసంలో ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్‌ను పరిశీలించి, దాని పనితీరు, నిర్వహణ విధానం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల కలుగుతున్న ప్రయోజనాలపై వారితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో సోలార్ యూనిట్ల ఏర్పాటు పురోగతిపై తెలంగాణ రెడ్‌కో, విద్యుత్ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మొదటి విడతలో అర్హులైన 764 మంది లబ్ధిదారులకు సోలార్ యూనిట్లు మంజూరుకాగా, ఇప్పటివరకు 251 ఇళ్లలో సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఇళ్లకు అవసరమైన సామగ్రిని త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చి, ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైన ఆత్మకూర్ గ్రామంలో మిగిలిన లబ్ధిదారుల ఇళ్లలో కూడా సోలార్ యూనిట్ల ఏర్పాటు ఆలస్యం కాకుండా అవసరమైన మెటీరియల్‌ను వెంటనే సమీకరించి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, టీజీ రెడ్‌కో ఫీల్డ్ అధికారులు దీపక్, నవీన్ కుమార్ యాదవ్, ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు భరత్ కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందాలి

- **కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **ఓపీ నమోదు, మాతా-శిశు సేవలు, ఫార్మసీ, ఇమ్యునైజేషన్ విభాగాల పరిశీలన...**



హనుమకొండ /ఆత్మకూర్ బ్యూరోచీఫ్ జూలై 30(విజన్ ఆంధ్ర ) : జిల్లాలోని ప్రభుత్వ వైద్య సంస్థల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ విభాగం, మందుల నిల్వ గది, ల్యాబ్, ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్, అబ్జర్వేషన్ వార్డులు, టీకాల నిల్వ కేంద్రం, రికార్డుల నిర్వహణ, ఓపీ నమోదు విధానం, వైద్యులు, సిబ్బంది హాజరు పట్టిక, మాతా-శిశు సంరక్షణ సేవల రికార్డులను పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓపీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ సకాలంలో వైద్యం అందించాలన్నారు. ఓపీ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, గర్భిణులకు నాణ్యమైన మాతా-శిశు ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరమైన మందులు ఫార్మసీలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి ఉద్యోగి సేవాభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ స్పందన, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ కాలేజీలో హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి30 జూలై : దోస్త్ ఆన్లైన్ ద్వారా గజ్వేల్, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ ప్రాంతాల నుండి అడ్మిషన్ పొందిన విద్యార్థి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ హబ్, మరియు సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం సఖి కేంద్రం వెనకాల వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లలో హాస్టల్ సౌకర్యం గూర్చి జిల్లాకలెక్టర్‌క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దోస్త్ - ద్వారా రాష్ట్రం నలుమూల నుండి సిద్దిపేట, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందారని చదువుకోడానికి కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయి కానీ నిరుపేద విద్యార్థులు కావున ప్రవేట్ రూమ్ తీసుకుని చదువే స్తోమత లేఖ అడ్మిషన్ తీసుకోక కళాశాల నుండి మార్చుకోకుండా వివిధ ప్రాంతాల నుండి అడ్మిషన్ పొంది ప్రభుత్వం తరపున హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని ఏ ఒక్క విద్యార్థి కళాశాల నుండి వెళ్లకుండా విద్యార్థి, విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ హబ్ లో ఎడ్యుకేషన్ హబ్ లో వెనకాల కాలిగా ఉన్న భవనాలు సైతం హాస్టల్ కొరకు సిద్ధం చెయ్యాలని, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ లో కొన్ని గదులను కేటాయించి అందులో విద్యార్థులు ఉండడకోసం బెడ్స్, వాష్ రూమ్, కిచెన్ అన్ని నిర్మించాలని ఈడబ్ల్యూఐడిసి ి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను కేటాయించం జరుగుతుందని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే పూర్తి చెయ్యాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టర్ను ఆదేశించారు. అంతరం సఖికేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిత, ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ శారద, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కవచ్’కు విజయవంతంగా ఏడాది పూర్తి

**- ఎస్పీ రాజేష్ చంద్ర**




కామారెడ్డి బ్యూరో జులై 31 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా 2025 జూలై 25న ప్రారంభించిన ‘ఆపరేషన్ కవచ్’ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ప్రివెంటివ్ పోలీసింగ్‌లో భాగంగా రాత్రి వేళల్లో చేపట్టిన వాహన తనిఖీలు, గస్తీలు, అనుమానితుల పరిశీలనతో నేరాల నియంత్రణలో గణనీయమైన ఫలితాలు సాధించినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 5,16,984 వాహనాలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి 3,572 కేసులు నమోదు చేశామని, 1,19,052 మందిని పాపిలాన్ పరికరంతో పరిశీలించి 209 మంది అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు.

- గంజాయి, అక్రమ రవాణాపై ఉక్కుపాదం..

డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా 6 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 18 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం 403 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా, దాని విలువ సుమారు రూ.2.01 కోట్లు ఉంటుందని చెప్పారు. జాతీయ రహదారి44పై పనసపండ్ల లోడులో అక్రమంగా తరలిస్తున్న 387 కిలోల గంజాయిని ఒక్క కేసులోనే స్వాధీనం చేసుకోవడం విశేషమన్నారు.అక్రమ ఇసుక రవాణాపై 11 కేసులు, పశువుల అక్రమ రవాణాపై 3 కేసులు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై 3 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రూ.43 లక్షల నగదు, 18 దొంగిలించిన మోటార్ సైకిళ్లు, 5 దేశీయ తుపాకులు, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# తిర్యాణి బంద్‌కు వ్యాపారుల సంపూర్ణ మద్దతు

**- అభివృద్ధి జేపీసీ పిలుపుతో స్వచ్ఛందంగా షాపులు మూసివేత....**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30.(విజన్ఆంధ్ర) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల అభివృద్ధి కోసం జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుకు మేరకు గురువారం రోజున స్వచ్ఛందంగా బందు కొనసాగుతుంది, మండల అభివృద్ధి, శాశ్వత రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ జేఏసీ చేపట్టిన బంద్‌కు సంఘీభావంగా వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. మండలంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు, కిరాణా దుకాణాలు, మొబైల్ షాపులు, ఫోటో స్టూడియోలు, మీ సేవ, ఇంటర్నెట్ సెంటర్లు సహా అన్ని వాణిజ్య సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. ఈ సందర్భంగా వ్యాపారులు జేఏసీ సభ్యులు మాట్లాడుతూ మండల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్క వ్యాపారులు ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు - జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 30,(విజన్ ఆంధ్ర) భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత వాతావరణంలో అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని సూచించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నం. 8500844365 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర పరిస్థితులలో ప్రజలు ఈ నంబర్‌ను సంప్రదించి సహాయం పొందాలని తెలిపారు.

# కవులు వర్తమాన స్థితిగతుల్ని అధ్యయనంచేస్తూ రచనలుచేయాలి.

**- కొండి మల్లారెడ్డి తెరవే, రాష్ట్ర అధ్యక్షులు**



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి జూలై 30 : తెలంగాణ రచయితల వేదిక (తెరవే) సిద్ధిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె) జయంతి సభ, కవిసమ్మేళనం గురువారం సిద్ధిపేటలో ఘనంగా నిర్వహించారు. మహమూద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవుని పుట్టుక, జీవన పరిణామ క్రమం, శాస్త్రసాంకేతికత, ఆధ్యాత్మికత వంటి అంశాలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించిన 'విశ్వంభర' కావ్యంతో సినారె జ్ఞానపీఠ పురస్కారంతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు పొందారని పేర్కొన్నారు. తెలుగు భాష, సాహిత్య కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహాకవిగా సినారె నిలిచారన్నారు. నేటి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను లోతుగా అధ్యయనం చేస్తూ కవులు, రచయితలు సాహిత్య సృష్టి చేయాలని కొండి మల్లారెడ్డి సూచించారు. సినారెను ఆదర్శంగా తీసుకుని భావితరాలకు మార్గదర్శకంగా నిలిచే రచనలు చేయాలని పిలుపునిచ్చారు. కావ్యాలు, నవలలు, నాటికలు, గేయాలు, గజల్స్ తదితర ప్రక్రియల ద్వారా సినారె తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. అనంతరం నిర్వహించిన కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను వినిపించి సినారెకు సాహిత్య నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెరవే జిల్లా బాధ్యులు పర్కపెల్లి యాదగిరి, అశోకరాజు, స్రవంతి మహిపాల్, పిల్లి మహేందర్, పెండెం శ్రీధర్, పప్పుల రాజిరెడ్డి, కర్క మహేందర్, మిట్టపల్లి పరశురాములు, కాల్వ రాజయ్య, పెందోట వెంకటేశ్వర్లు తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

# ప్రజలు వాగులు దాటే సాహసం చేయకూడదు - జిల్లా కలెక్టర్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 30:(విజన్ ఆంధ్ర) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరూ వాగులు దాటే సాహసం చేయకూడదని జిల్లా కలెక్టర్ ఖ. హరిత అన్నారు, గురువారం నాడు కలెక్టర్ ఆసిఫాబాద్ మండలంలోని గుండి వాగును వరద ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, నదులు నిండుగా ప్రవహిస్తున్నాయి. ప్రజలు, వ్యవసాయదారులు, పశువుల కాపరులు వాగులు దాటే సాహసం చేయవద్దు. ప్రవాహం ఎక్కువగా ఉన్న వాగులు, వంతెనలు, అల్పస్థాయి వంతెనల (కల్వర్టుల) వద్ద రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీసు సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరినీ వాగు దాటడానికి అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మండలంలోని గుండి వాగు ప్రవాహాన్ని,తుంపెల్లి వగుపై ఉన్నా లోలెవల్ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఏదైనా అత్యవసర సహాయం కావలసి వస్తే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్: 8500844365 ను సంప్రదించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,పోలీస్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ సవరణ కార్యక్రమాన్ని నిశితంగాపర్యవేక్షించాలని ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచన

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి29 జూలై : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగాపర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బి.ఎల్.ఓ. సూపర్వైజర్లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, ఈ.ఆర్.ఓ.లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలహేతుబద్ధీకరణను నియమనిబంధనలకు అనుగుణంగాచేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఒక కుటుంబానికి సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగి ఉండేలాహేతుబద్ధీకరణను చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలు డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎ.ఎస్.డి. జాబితా తయారు చేసిన తరువాత సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో



కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ....జిల్లాలో ూ×= ప్రక్రియ 87.54 శాతం పూర్తయిందని, 11.32 శాతం షిఫ్టెడ్, డెత్, ఇతరత్రా జాబితాలో ఇంకా 1.14 శాతం ూ×= ప్రక్రియ పెండింగ్ ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, ఈఅర్ఓ స్థాయిలో సమావేశాలకు చేస్తున్నామని నిర్ణీత సమయానికి 100% పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్ధిపేట జిల్లా వారిచే జారీ చేయడమైనది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగాపర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బి.ఎల్.ఓ. సూపర్వైజర్లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, ఈ.ఆర్.ఓ.లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలహేతుబద్ధీకరణను నియమనిబంధనలకు అనుగుణంగాచేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఒక కుటుంబానికిసంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగిఉండేలాహేతుబద్ధీకరణను చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలుడాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎ.ఎస్.డి. జాబితా తయారు చేసిన తరువాత సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ....జిల్లాలో ఎస్సార్ ప్రక్రియ 87.54 శాతం పూర్తయిందని, 11.32 శాతం షిఫ్టెడ్, డెత్, ఇతరత్రా జాబితాలో ఇంకా 1.14 శాతం ఎస్సార్ ప్రక్రియ పెండింగ్ ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, ఈఅర్ఓ స్థాయిలో సమావేశాలకు చేస్తున్నామని నిర్ణీత సమయానికి 100% పూర్తి చేస్తామని తెలిపారు.

# సామాన్యులకు మరో షాక్..

## భారీగా పెరిగిన బియ్యం ధరలు.. ఎంతంటే..?

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి జులై 30 : తెలంగాణలో సామాన్యులకు షాకింగ్ వార్త. బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడి తగ్గిపోతుందనే ఆందోళనలు రేకెత్తుతున్నాయి. దీని వల్ల వ్యాపారులు బియ్యాన్ని నిల్వ చేసుకుంటున్నారు. ఈ కారణంతో ధరలు పెరుగుతున్నాయి. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా బియ్యం ధరలు పెరిగాయి. తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే, ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారుకేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారుఅభిప్రాయపడ్డారు.. అయితేధరలపెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రంప్రకారం.. భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు, ఎరువులు-ఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 10-20



శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 30-50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదంఉందనిహెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులుభావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలుకొనసాగితేవినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందనినిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో వరద నీరు చిన్నారుల భవిష్యత్తుకు గండి

**- వర్షాలకు జలమయమైన అంగన్వాడీ కేంద్రం.. నిత్యావసర సరుకులు తడిసి నష్టం..**

**- వెంటనే నూతన భవనం నిర్మించాలని అధికారులకు గ్రామ పటేల్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి విజ్ఞప్తి**

వాంకిడి జూలై 30( విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రం కురుస్తున్న ఎడతెరిపి వర్షాలకు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటోంది. వర్షపు నీరు భవనంలోకి చేరడంతో అంగన్వాడీ కేంద్రం మొత్తం జలమయమైంది. చిన్నారులు విద్యాభ్యాసం, ఆటపాటలు, పోషకాహార కార్యక్రమాలు నిర్వహించాల్సిన గది నీటితో నిండిపోవడంతో కేంద్రం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ బాలల సంక్షేమ పథకాల అమలుకు కేంద్ర బిందువుగా ఉండాల్సిన అంగన్వాడీ, ప్రస్తుతం వరద నీటిలో మునిగిపోయి ఉండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వర్షపు నీటిని స్థానిక అంగన్వాడీ ఆయమ్మ బిందెలతో ఎత్తిపోస్తున్న దృశ్యం గ్రామస్థుల హృదయాలను కలచివేసింది. చిన్నారులకు సేవలు అందించాల్సిన సిబ్బంది, నీరు తోడే పనిలో నిమగ్నం కావాల్సి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి మాట్లాడుతూ.. సరండి గ్రామ అంగన్వాడీ భవనం ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో కొనసాగుతోందని, ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నూనె, ఉప్పు, పిల్లలకు అందించే పోషకాహార పదార్థాలు, గుడ్లు, వంట సామగ్రి, విద్యా బోధనకు ఉపయోగించే పుస్తకాలు, ఆట వస్తువులు, ఫర్నిచర్ తదితర సామగ్రి వర్షపు నీటికి తడిసి పాడయ్యే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన సామగ్రి సరైన



రక్షణ లేక నష్టపోవడం విచారకరమన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో అంగన్వాడీ కేంద్రంలో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, తేమ కారణంగా గోడలు బలహీనపడుతున్నాయని, నేల జారుడుగా మారి పిల్లలు కిందపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. గోడలలో తేమ పెరగడం వల్ల ఎప్పుడైనా ప్లాస్టర్ ఊడిపోయే అవకాశం ఉందని, పైకప్పు లీకేజీలు మరింత ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. అదేవిధంగా, వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు, విషపురుగులు, పాములు వంటి జీవులు అంగన్వాడీ కేంద్రంలోకి ప్రవేశించే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వంటి అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు ప్రతిరోజూ అందించే వేడి భోజనం, గుడ్లు, పోషకాహారం పరిశుభ్రమైన వాతావరణంలో తయారు కావాల్సి ఉండగా, ప్రస్తుతం నీటితో నిండిన భవనంలో అలాంటి పరిస్థితులు లేకపోవడం బాలల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని మేంఘజి పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అంగన్వాడీకి పంపేందుకు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం బాలల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, కానీ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ భవనాల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉందని ఆయన విమర్శించారు. కాగితాలపై అభివృద్ధి చూపించడం కాకుండా, గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ భవనం చుట్టూ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు నేరుగా భవనంలోకి ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. వెంటనే డ్రైనేజీ కాలువలు నిర్మించడం, భవనం స్థాయిని ఎత్తు చేయడం, వర్షపు నీరు చేరకుండా రక్షణ గోడ ఏర్పాటు చేయడం వంటి శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి మాట్లాడుతూ..చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. అధికారులు వెంటనే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలి. దెబ్బతిన్న నిత్యావసర సరుకులను వెంటనే భర్తీ చేయాలి. అత్యవసర నిధులు మంజూరు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు, శాశ్వత పరిష్కారంగా అన్ని సౌకర్యాలతో కూడిన నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐసీడీఎస్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని, భవనం నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యంతో రాజీ పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు కూడా చిన్నారుల కోసం నడుస్తున్న అంగన్వాడీ కేంద్రం వరద నీటిలో మునిగిపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ, రేపటి పౌరులైన చిన్నారులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, శాశ్వత అంగన్వాడీ భవనం అందించడం ప్రభుత్వ బాధ్యత. అధికారులు ఇకనైనా స్పందించి సరండి గ్రామానికి నూతన అంగన్వాడీ భవనం మంజూరు చేసి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి అని విజ్ఞప్తి చేశారు.

# దహేగం పెంచికల్ పేట్ మండలాల్లో 12 మంది NDRF బృందం మోహరింపు

కాగజ్‌నగర్, జూలై 30 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దహెగాం, పెంచికల్‌పేట్ మండలాల్లో అత్యవసర సహాయక చర్యల కోసం 12 మంది సభ్యులతో కూడిన NDRF బృందాన్ని సిద్ధంగా ఉంచారు. జిల్లాలో వర్షాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విపత్తు పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేలా NDRF బృందం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందన్నారు. వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రాంతాలు, లోతట్టు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు బృందం అన్ని పరికరాలతో సిద్ధంగా ఉందన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడిన వెంటనే పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారుల సూచనలు మాత్రమే పాటించాలని కోరారు. అవసరం లేకుండా




వరద నీటిలోకి వెళ్లవద్దని, వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి మాట్లాడుతూ, అధికారులు 24 గంటలు అప్రమత్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు సహకరిస్తే ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోగలమన్నారు. దహెగాం మండల తహసీల్దార్ (MRO) మునావర్ షరీఫ్ మాట్లాడుతూ, అవసరమైన సహాయక సామగ్రిని సిద్ధంగా ఉంచామని, ప్రమాద సూచనలు వచ్చిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. NDRF బృంద సభ్యులు స్థానిక పరిస్థితులను పరిశీలించి, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, దహెగాం MRO, దహెగాం ఎస్ఐ, NDRF బృంద సభ్యులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలితం.. కల్వకుర్తి నుంచి 23 మంది జాతీయ క్రీడాకారిణులు

## నల్లమల గుండెల్లో రహస్యం.. రాత్రికి రాత్రే ప్రత్యక్షమైన నంది

- దర్గా వెనుక పురాతన ద్వారం వద్ద 2 అడుగుల నల్లరాతి విగ్రహం..
- ఎవరు తెచ్చారు? ఎందుకు?



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జులై 29, (విజన్ ఆంధ్ర): శ్రీశైలానికి వెళ్లే దారిలో మన్ననూరు అడవుల్లో సోమవారం ఉదయం ఒక అద్భుతం ఆవిష్కృతమైంది. శతాబ్దాల చరిత్ర ఉన్న నిరంజన్ షావలి దర్గా వెనుక, ప్రతాపరుద్రుని కోటకు చెందిన పురాతన రాతి ద్వారం ముందు నల్లగా మెరిసే నంది విగ్రహం కనిపించింది. ఎత్తు దాదాపు 2 అడుగులు, పొడవు 3 అడుగులు. నల్లరాతితో చెక్కిన ఈ విగ్రహం చుట్టూ ఎలాంటి ఆధారం లేదు. కానీ నేలపై వాహనం చక్రాల గుర్తులు మాత్రం స్పష్టంగా ఉన్నాయి. అంటే ఎవరో రాత్రివేళ రహస్యంగా తెచ్చి ఇక్కడ వదిలి వెళ్లారా?

**ఈ ప్రశ్నే ఇప్పుడు నల్లమల మొత్తాన్ని ఊపేస్తోంది.**

ఉదయాన్నే శ్రీశైలం యాత్రకు వెళ్లిన భక్తులు మొదట ఈ విగ్రహాన్ని చూసి షాక్ అయ్యారు. "ఇన్నేళ్లుగా ఈ దారిలో వస్తున్నాం. ఇలాంటి విగ్రహం ఇక్కడ ఎప్పుడూ లేదు" అని స్థానికులు చెబుతున్నారు. కాసేపటికే విషయం గ్రామాలకు పాకింది. జనం గుంపులు గుంపులుగా వచ్చి విగ్రహం చుట్టూ మూగారు. కొందరు భక్తితో పూజలు చేశారు.

**కానీ ఈ విగ్రహం రావడానికి వెనుక కథ ఏంటి?**

స్థానికుల్లో రెండు రకాల చర్చలు నడుస్తున్నాయి. ఒకటి చారిత్రక కోణం. ప్రతాపరుద్రుని కోట ద్వారం వద్ద దొరకడం వల్ల ఇది కాకతీయుల కాలం నాటి విగ్రహం కావచ్చని కొందరు అంటున్నారు. రెండోది గుప్తనిధుల కోణం నల్లమలలో గతంలోనూ ఇలాంటి తవ్వకాలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఎవరైనా తవ్వి, దొరికిన విగ్రహాన్ని అధికారులకు దొరకకుండా ఇక్కడ పడేసి వెళ్లారా అనే అనుమానం. "వాహనం ఇక్కడి వరకు వచ్చిన గుర్తులు ఉన్నాయి. అర్ధరాత్రి ఎవరు తెచ్చారు? అటవీ శాఖ సిబ్బంది ఎందుకు చూడలేదు?" అని యువకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు ఈ విగ్రహం భద్రత, దాని మూలాలు తేలాల్సిన అవసరం ఉంది. పురావస్తు శాఖ, పోలీసు, అటవీ అధికారులు వెంటనే స్పందించి దర్యాప్తు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఇలాంటి పురాతన సంపదలు కూడా అక్రమంగా తరలిపోయే ప్రమాదం ఉంది. నల్లమల అడవి ఇప్పటికే ఎన్నో రహస్యాలకు నిలయం. ఇప్పుడు ఆ రహస్యాల జాబితాలోకి ఒక నల్లరాతి నంది కూడా చేరింది. దాని వెనుక ఉన్న నిజం ఏమిటో తేలాల్సి ఉంది.

## వ్యక్తిత్వ వికాసానికి పద్యసాహిత్యం ఉత్తమ మార్గదర్శకం : డా. ఆర్. మహేందర్ రెడ్డి



మల్కాజిగిరి, జూలై 30, (విజన్ ఆంధ్ర):వ్యక్తిత్వ వికాసానికి పద్యసాహిత్యం ఉత్తమ మార్గదర్శకమని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు డా. ఆర్. మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో "తెలుగు పద్యం వ్యక్తిత్వ వికాసం" అనే అంశంపై విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డా. ఆర్. మహేందర్ రెడ్డి తెలుగు పద్యసాహిత్యంలోని జీవన విలువలు, సందేశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరిం చారు. వివిధ సందర్భాలకు సంబంధించిన పద్యాలను హృద్యంగా ఆలపిస్తూ వాటి భావాన్ని విశదీకరించారు. ఆయన పద్యగానం, వ్యాఖ్యానం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుని కార్యక్రమం ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగాధిపతి పి. శైలజ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ డా. అడవిరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇలాంటి విద్యాపరమైన కార్యక్ర మాలు విద్యార్థుల్లో భాషా నైపుణ్యంతో పాటు విలు వలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా. శోభన్ బాబు, ప్రొఫెసర్ వెంకట రెడ్డి, ఐక్యూఏసి కో ఆర్డినే టర్ డా.రాజేశ్ కుమార్ అకడమిక్ కో ఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ జి ఎన్ జగన్, డాక్టర్ బ్రిజేశ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల జిల్లా అధ్యక్షుడిగా రామాపురం నాగరాజు ఎన్నిక



వడ్డేపల్లి జూలై 30( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఉప సర్పంచుల అధ్యక్షుడిగా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ ఉపసర్పంచ్ గా నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గద్వాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్ అధ్యర్యం లో గురువారం జిల్లా కేంద్రంలో ఉప సర్పంచ్ ల జిల్లా అధ్యక్షుడు నీ ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్లా కార్తిక్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఉప సర్పంచ్ లు కలిసి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని, అందులో భాగంగానే మా వారికి ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా తీర్చడానికి కృషి చేస్తానని, వారి అండదండలు నాకు ఉండాలని, మా వారికి ఏ సమస్య వచ్చినా వారి అండదండలతో తీర్చడానికి ప్రయత్నం చేస్తానని, నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాగరాజు అన్నారు.

- ప్రభుత్వ సహకారంతో అందించిన శిక్షణలో గ్రామీణ బాలికల సత్తా
- రాణి రుద్రమ అవార్డు నుంచి సెయిలింగ్ బంగారు పతకం వరకు




**ఉమ్మడి పాలమూరు బ్యూరో,జులై 30, విజన్ ఆంధ్ర:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల నుంచి 2025–26 విద్యా సంవత్సరానికి గాను 23 మంది విద్యార్థినులు 38 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఇందుకు నిదర్శనం.

### ప్రభుత్వ పెట్టుబడే విజయానికి పునాది

గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను బయటకు తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందించిన శిక్షణలో ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్, ఆధునిక




క్రీడా పరికరాలు, శిక్షణ శిబిరాలు, పోషకాహారం అందించింది. ఆ పెట్టుబడి ఈరోజు ఫలితం ఇచ్చింది. ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్, టెన్నీకాయిట్, సెయిలింగ్, షూటింగ్ బాల్ అనే వివిధ క్రీడల్లో ఈ పాఠశాల విద్యార్థినులు జాతీయ జెర్సీ వేసుకునే అవకాశం పొందారు.

### వారి సాధన గాథలు ఇవే

**ఎం.శ్రీలక్ష్మి - ఖో-ఖో స్టార్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా ప్రవేశపెట్టిన "రాణి రుద్రమదేవి అవార్డు" ను వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఖో–ఖో పోటీల్లో చెలరేగి ఆడి పదవ తరగతి శ్రీలక్ష్మి సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే శ్రీలక్ష్మి సౌత్–జోన్ జూనియర్, జూనియర్, సీనియర్ అనే ఎనమిది స్థాయిల జాతీయ పోటీలకు ఒకేసారి ఎంపికై చరిత్ర సృష్టించింది.

**పి.ఝాన్సీ - నీటిపై జెండా ఎగరేసిన చిన్నారి**

ఎనిమిదవ తరగతి ఝాన్సీ 2025 ఏప్రిల్ నుంచి సెయిలింగ్ – (నౌకయాన పడవల) పందెం లోకి అడుగుపెట్టింది. కొన్ని నెలల్లోనే 7 జాతీయ స్థాయి పోటీలు ఆడింది. భోపాల్, మేఘాలయ, సికింద్రాబాద్, మాన్సూన్ రెగట్టా, ఇండిపెండెన్స్ డే రెగట్టాల్లో పోటీపడి 1 బంగారు,1 వెండి పతకం సాధించింది. నల్లమల ప్రాంతం నుంచి వచ్చి నీటిపై జాతీయ పతకం కొట్టడం ఇదే మొదటిసారి.

**శ్రీనిధి - టెన్నికాయిట్ లో హ్యాట్రిక్**

పదవ తరగతి శ్రీనిధి తెన్నీకోట్ లో ఇప్పటికే 3 జాతీయ పోటీలు ఆడింది. కేరళ, జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్ వేదికలపై తన ఆటతో అందరినీ ఆకట్టుకుంది.

**ప్రియాంక - వాలీబాల్ పోరాట యోధురాలు**

తొమ్మిదవ తరగతి ప్రియాంకలి వాలీబాల్ లో 5 రాష్ట్ర స్థాయి పోటీలు ఆడి, 1 జాతీయ పోటీకి ఎంపికైంది. నెట్ దగ్గర ఆమె కొట్టే స్మాష్ లను చూసి కోచ్ లు సైతం మెచ్చుకున్నారు.

**బి.వర్షిత - కబడ్డీలో బంగారు పతకం**

తొమ్మిదవ తరగతి వర్షిత కబడ్డీలో 4 రాష్ట్ర స్థాయి పోటీలు ఆడింది. కష్టపడి 1 జాతీయ పోటీలో బంగారు పతకం కూడా సాధించింది. గా+ఖీ ఖ/14 జాతీయ స్థాయి కి కూడా ఎంపికైంది.

**మిగతా 18 మంది జాతీయ స్థాయి జాబితా**

ఖో–ఖో: జి.మీనాక్షి, పి.స్పందన, ఇ.సాయి కీర్తన, ఎం.లహరి, పురందేశ్వరి,త్రిషణ, ఎస్.కె.సానియా, టి.నక్షత్ర, ఆర్.ఐశ్వర్య
టెన్నీకాయిట్: పి.జాష్ణవి, జి.మమత, తరణి, భార్గవి, జీవిత
వాలీబాల్: జి.మైత్రి, ఎన్.శ్రీలేఖ – ఖ/14 SGF
షూటింగ్ బాల్: బి.శివాని, ఎం.అక్షర– వరంగల్ జాతీయ స్థాయిలో
**సెయిలింగ్: ఎం.అక్షర ఉన్నారు.**

**అవార్డులతోనూ మెరిశారు**

2024–25లో శ్రీలక్ష్మికి రాణి రుద్రమ అవార్డు ఖో–ఖోలో, 2025–26లో ఎం.లహరికి సీనియర్ స్టేట్ స్థాయిలో బెస్ట్ డిఫెండర్ అవార్డు లభించాయి. వీరంతా మైసూర్, అయోధ్య, జబల్పూర్, బరేలి, జమ్మూ, కేరళ, హర్యానా, కర్ణాటక, తెలంగాణలలో జరిగే జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున పోటీపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలపై చేసిన పెట్టుబడికి కల్వకుర్తి బాలికలే ఉత్తమ ఉదాహరణ. గ్రామీణ ప్రాంతం నుంచి కూడా జాతీయ స్థాయికి వెళ్లవచ్చని వీరు నిరూపించారు.

### "గ్రామం నుంచి జాతీయం వరకు ప్రయాణం"



పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగమణి మాట్లాడుతూ "ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు, శిక్షణ వల్లే ఈ పిల్లలు ఈ స్థాయికి చేరుకున్నారు. కల్వకుర్తి నుంచి ఒలింపిక్స్ కు క్రీడాకారిణులను పంపడమే మా కల" అన్నారు...

### ఇండియా తరపున ఇంటర్నేషనల్ క్రీడల్లో పాల్గొనాలని ఉంది..



మొదటగా సైలింగ్ నౌకయానం ఆడటం అంటే భయం వేసింది. ప్రభుత్వం మాలాంటి గ్రామీణ యువతలను కూడా యాచ్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈత నేర్పించి ఈ క్రీడలో పాల్గొనే విధంగా చేశారు.మా ప్రిన్సిపాల్ చాలా చెప్పింది అందుకే ఒక గోల్డ్ మెడల్ రెండు సిల్వర్ మెడలో గెలిచాను ఇండియా తరపున ఇంటర్నేషనల్ లో ఆడాలని ఉంది...

**- ఝాన్సీ, 8వ తరగతి,ఎంజేపీ,కల్వకుర్తి...**

### క్రీడల ద్వారా విద్యార్థులను భారతదేశానికి ఎంపిక చేయడం నా లక్ష్యం..



నా తల్లిదండ్రులు నేను చదివిన చోటే ఉద్యోగం పొందినందుకు గర్వపడుతున్నారు. గవర్నమెంట్ ఎంజేపీ పాఠశాలల్లో సంస్థా క్రీడా ఛాంపియన్లను తయారు చేయడానికి మరింత ప్రోత్సాహం ఇస్తోంది. నా కల క్రీడల ద్వారా నా విద్యార్థులను భారతదేశానికి గర్వకారణంగా నిలిచి, దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడం....

**- సింధూజ, ఫిజికల్ డైరెక్టర్,**
**ఎంజేపీ స్కూల్, కల్వకుర్తి...**

### ఇంటర్నేషనల్ ప్లేయర్ గా గుర్తింపు కావాలి..



మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో చేరినప్పుడు తల్లిదండ్రులను విడిచిపెట్టి చదువుకోవాలంటే చాలా భారంగా అనిపించేది కానీ ఇక్కడ అన్ని వసతులు ఏర్పాట్లను చూసి టీచర్ల ప్రోత్సాహం చూసి స్నేహితులు సహకరించడంతో వాలీబాల్ ఆట ఆడడం మొదలుపెట్టాను. నాకు ఇంటర్నేషనల్ ప్లేయర్ గా గుర్తింపు కావాలని ఉంది...

**- ప్రియాంక,**
**తొమ్మిదవ తరగతి, ఎంజేపి స్కూల్, కల్వకుర్తి..**

### కబడ్డీ ఆడాలంటే ముందు భయం వేసింది..



పాఠశాలలో నా స్నేహితులు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క ఆటలలో ప్రతిభ కనబరుస్తున్నారు. నేను ఎలాగైనా ఒక ఆట ఆడాలి అనుకోని కాబట్టి నేర్చుకున్నాను మొదట్లో కబడ్డీ ఆడాలంటే భయం అయింది. ఇప్పుడు కబడ్డీ ఆడి గోల్డ్ మెడల్ సంపాదించాను. భవిష్యత్తులో ఇండియా లెవెల్ లో ఆడాలని ఉంది...

**- వర్షిత,**
**తొమ్మిదో తరగతి, ఎంజేపి, స్కూల్ కల్వకుర్తి**

### ఐపీఎస్ కావాలనేది నా లక్ష్యం...



ప్రభుత్వ పాఠశాలలంటే ఏదో నామమాత్రంగా ఉన్నాయనుకున్నా కానీ ప్రభుత్వ సహకారంతో పాఠశాల ప్రిన్సిపాల్, పి.డి ఇచ్చిన ధైర్యంతో ఖోఖో లో రాణి రుద్రమదేవి అవార్డు వరించింది చాలా సంతోషంగా ఉంది. ఐపీఎస్ కావాలనేది నా లక్ష్యం..

**- శ్రీలక్ష్మి, పదవ తరగతి, కల్వకుర్తి...**

## మిడ్జిల్‌లో ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### బూత్ కేంద్రాలను సందర్శించి పురోగతిని సమీక్షించిన జాయింట్ కలెక్టర్ వేగవంతంగా నమోదు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



మిడ్జిల్: జూలై 30, విజన్ ఆంధ్ర : మిడ్జిల్ మండల కేంద్రంలో గురువారం జాయింట్ కలెక్టర్ , మిడ్జిల్ ఎమ్మార్వో తో కలిసి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని బూత్ కేంద్రాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ బీఎల్ఓలు బీఎల్ఏలు ,జీపీఓలతో సమావేశమై ఎస్ఐఆర్ ఎనిమరేషన్ ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత మేరకు ఓటర్ నమోదు పూర్తయింది, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య ఎంత, ఇంటింటి సర్వే ఎలా కొనసాగుతోంది అనే అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరిని తప్పకుండా నమోదు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఇంటింటికీ వెళ్లి ఎనిమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ప్రజలు కూడా సహకరించాలని, అవసరమైన పత్రాలను అందజేసి తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.